

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

ఆదివారం | 05 నవంబర్ 2023 | www.navatelangana.com

ఓటర్లపై నజర్



- నమ్మకస్తులు.. తటస్తులు.. వ్యతిరేకులు
- లబ్ధిదారులు చేజారకుండా పార్టీల జాగ్రతలు
- ఇతర పార్టీల నుంచి చేరికలపై దృష్టి
- నమ్మకస్తులకు బూత్‌స్థాయి బాధ్యతలు
- ఓటర్లను కలిసేందుకు తిరుగుతుడు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన పార్టీలు ఓటర్లపై దృష్టి సారించారు. ఓటును తమకు అనుకూలంగా మల్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే అభ్యర్థుల్ని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రత్యేక వ్యూహాలతో ముందుకు సాగుతోంది. అభ్యర్థుల ప్రచార సరళి, నాయకులు, కార్యకర్తలతో పనిచేయించడం, బూతుస్థాయి బాధ్యతలు, ఓటర్లను మూడు క్యాటగిరీలుగా విభజించడం, ఇతర పార్టీ నుంచి వసల్ని పెంచడం ఇలా అనేక స్ట్రాటజీలను అనుసరిస్తున్నారు. ఇందులో బీఆర్ఎస్ ముందుందనే చెప్పాలి. హాట్రిక్ విజయం సాధించేందుకు సర్వశక్తుల్ని ఒడ్డుతున్నారు. అభ్యర్థుల గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. తెర ముందు జరిగే సభలు, సమావేశాలు, చేరికలు, ప్రచారాలతో పాటు తెరచాటున సాగించాల్సిన అనేక తంతాంగాల్ని నడుపుతున్నారు. ఓట్లర్ల వద్దకెలా వెళ్లాలనే అంశంలో రూట్‌మ్యాప్ ఇచ్చారు.

మూడు క్యాటగిరీల్లో ఓటర్ల

ఓటరు జాబితాల్లో ఓటర్లందర్నీ మూడు రకాలుగా విభజించారు. ప్రతి ఓటరునూ కలవాలనేది బీఆర్ఎస్ అధిష్టానం వ్యూహం. దాన్ని ఉమ్మడి మెదక్ జిల్లాలో అమలు చేస్తున్నారు. అందరి కంటే ముందే అభ్యర్థుల్ని ప్రకటించడంతో 11 మంది ముందే రూపొందించిన రూట్‌మ్యాప్ ఆధారంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బూతుల వారిగా ఓటర్ల సంఖ్యను బట్టి నమ్మకస్తుల్ని ప్రత్యేక బాధ్యుల్ని నియమించారు. ఓటరు జాబితాలో ఉన్న వారిని నమ్మకస్తుల్ని ఎ గ్రూపుగా గుర్తిస్తున్నారు. అందులో ఉన్న పార్టీ క్యాడర్‌కు ఇతర ప్రాంతాల్లో ఉన్న వారి బంధువుల ఓట్లను కూడా బీఆర్ఎస్‌కు వేసేలా ప్లాన్ చేస్తున్నారు. తటస్థుల్ని రెండో రకంగా గుర్తించారు. వీరిపైనే బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి సారించింది. వీరిలో విపక్షాల పట్ల సానుభూతిగా ఉన్నవాళ్లెవరు..? బీఆర్ఎస్ పట్ల అనుకూలంగా ఉన్న వాళ్లెవరనేది గుర్తిస్తున్నారు. ప్రభుత్వం పట్ల వ్యతిరేకంగా ఉంటే వారిని అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న పథకాల్ని వివరించడం, తద్వారా వారికీ లబ్ధిచేకూరుస్తామనే నమ్మకాన్ని కల్గించేలా చూడాలనేది పార్టీ వ్యూహంగా కనిపిస్తుంది. వారి వ్యక్తిగత అవసరాలు తీరుస్తామని, ఇతర హామీలను ఇస్తున్నారు. ఎక్కువ మందిని బీఆర్ఎస్ వైపు తిప్పుకోవాలనే ఎత్తుగడను అనుసరిస్తున్నారు.

లబ్ధిదారులు చేజారకుండా జాగ్రతలు

ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాల ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లబ్ధిపొందిన వాళ్ల ఓట్లను వంద శాతం బీఆర్ఎస్ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. వివిద పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి జాబితాల్ని గ్రామాల వారిగా తీశారు. వారందర్నీ కలిసి ప్రభుత్వం, స్థానిక నాయకత్వం ద్వారా చేకూరి ప్రయోజనాన్ని గుర్తు చేస్తున్నారు. దళిత బంధు, బీసీ, మైనార్టీ బంధు ద్వారా ఎంపికైన వాళ్లు, ఆసరా ఫించన్లు,

2లో...

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సీఎం కేసీఆర్





- నామినేషన్ పత్రాలను దేవుని పాదాలపై పెట్టి పూజలు
- నామినేషన్ పత్రాలపై సంతకాలు
- ఆలయ ఆవరణలో కరచాలనం

నవతెలంగాణ-నంగునూరు

సెంటిమెంట్ దేవాలయంగా పేరుగాంచిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామ వెంకటేశ్వర స్వామిని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు దర్శించుకున్నారు. మంగళవాయిద్యలతో పూర్ణకుంభంతో వేదపండితులు వారికి స్వాగతం పలికారు. వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద నామినేషన్ పత్రాలను పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయంలో నామినేషన్ పత్రాలపై సీఎం కేసీఆర్ సంతకాలు చేశారు. 1985 నుంచి

2లో...

ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వర్తించాలి



2లో...

కమ్యూనిస్టులను గెలిపించండి

– సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



2లో...

ఉమ్మడి జిల్లాలో రెండోరోజు 13 నామినేషన్లు



2లో...

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు వెంకటేష్‌బాబు సూచించారు. శనివారం రిటర్నింగ్ కార్యాలయంలో ఎన్నికలకు సంబం ధించిన మోడల్ కోడ్ అఫ్ కండక్ట్,

2లో...

మంచు దుప్పటి



నవ తెలంగాణ దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలం వ్యాప్తంగా శనివారం ఉదయం 8 గంటల వరకు మంచు దుప్పటి కప్పేసింది. చలికాలం ప్రారంభమైనప్పటి నుండి మొదటిసారిగా భారీగా మంచు పడడంతో వాహనదారులు, ఉదయం వాకింగ్‌కు వెళ్లేవారు, రైతులు పంట పొలాల లోనికి వెళ్లడానికి ఇబ్బంది పడ్డారు. ఉపశమనం

2లో...

గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



నవ తెలంగాణ- దుబ్బాక/ దుబ్బాక రూరల్

ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకుగాను దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డులో, మండలంలోని రఘోత్తంపల్లి, గోసాన్‌పల్లి, ఆకారం, రామక్కపేట

2లో...

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం, స్టాటిక్ సర్వైలేన్సు టీం, వీడియో సర్వైలేన్సు టీం, వీడియో వ్యూయింగ్ టీం, అకౌంటింగ్ టీంలతో సమావేశం నిర్వహించారు. రిటర్నింగ్ అధికారి రమేష్ బాబు, సహాయ ఎన్నికల అధికారులు దిలీప్ నాయక్, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో కేంద్ర పారా మిలటరీ దళాలు స్థానిక పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలన్నారు. ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా తమకు నచ్చిన నాయకుడికి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలన్నారు. దుబ్బాక ఎస్ఐ వి.గంగరాజు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మంచు దుప్పటి

(మొదటి పేజీ తరువాయి)

కోసం మంటలు కాపారు. చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో స్వెటర్లు, జర్కిన్లు, మంకీక్యాప్ లు ధరించాల్సిన పరిస్థితి. చలి ప్రభావం ఎక్కువ ఉండడంతో ప్రజలు ఉదయం బయటకు రావాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సీఎం కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ హాజరై పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అదేవిధంగా మంత్రి హరీష్ రావు ఏడవసారి నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు. అనంతరం దేవాలయం బయటకు వచ్చిన సీఎం కేసీఆర్ కరచాలనం చేసి మాట్లాడారు. అనంతరం కాన్వాయ్ లో వెళ్లి పోయారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఐజీ రమేష్, సీపీ శ్వేతా, ఏసీపీ సురేందర్ రెడ్డి తదితరులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సంతోష్ కుమార్, మాజీ ఎంపీ వేణుగోపాలచారి, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, బీఆర్ఎస్ ఇంచార్జ్ వంశీధర్ రావు,సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, కౌన్సిలర్లు, జడ్పీటీసీ తడిసిన ఉమా, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి,సొసైటీ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, సర్పంచులు వెంకటేశం, ఎంపీటీసీలు రవీందర్ రెడ్డి, దువ్వల మల్లయ్య వేముల వెంకట్ రెడ్డి, రాగుల సారయ్య, గోవిందారం రవి, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటర్లపై నజర్

(మొదటి పేజీ తరువాయి)

కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, రైతు బంధు, రైతు బీమా, ఎస్‌హెచ్‌జీ రుణాలు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, విద్యా రుణాలు, సీఎంఆర్ఎఫ్ ఇలాంటి పథకాల ద్వారా లబ్ధిపొందిన వాళ్లంతా బీఆర్ఎస్‌కు ఓట్లేసేలా ఆ పార్టీ నాయకులు ప్రత్యేక బృందాలను ఏర్పాట్లు చేశారు. వీటితో పాటు వ్యవసాయం, అభివృద్ధి ఇతర అంశాలపై సానుకూల వాతావరణం నెలకొల్పేందుకు ప్రయత్నించాలని చూస్తున్నారు.

బూతు స్థాయిలో నమ్మకస్తులకు బాధ్యతలు

పైపై పని కాకుండా క్షేత్రస్థాయిలో బూతు లెవల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం ముఖ్యంగా బావిస్తున్నారు. రాష్ట్ర స్థాయి వార్‌రూం, నియోజకవర్గాల వారిగా సెంట్రల్ వార్‌రూం, పోల్ మేనేజ్‌మెంట్ కమిటీ, మీడియా మేనేజ్ కమిటీ, సోషల్ మీడియా కమిటీ, క్రైసెస్ మేనేజ్‌మెంట్ కమిటీ, వీటిని పర్యవేక్షించేందుకు మరో కమిటీ ఇలా పని విభజన చేశారు. వీటిల్లో నమ్మకస్తులకే బాధ్యతలు అప్పజెప్పారు. ఏ కమిటీ అయినా సరిగ్గా పనిచేయకపోతే వాటిలో మార్పులు కూడా చేసుకోవాలనేది పార్టీ వ్యూహంగా చెబుతున్నారు.

రెండో రోజు తొలి నామినేషన్

స్వతంత్ర అభ్యర్థిగా కుచన్ పల్లి వాసి నాగరాజు

నవతెలంగాణ - మెదక్



అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శనివారం రెండో రోజు తొలి నామినేషన్ దాఖలైంది. మెదక్ జిల్లాలో మెదక్, నర్సాపూర్ రెండు నియోజకవర్గాలు ఉండగా మెదక్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా హవేలీఘనపూర్ మండలం కుచన్ పల్లి గ్రామానికి చెందిన గడ్డమీది నాగరాజు తొలి నామినేషన్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ కు అందజేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఎలాంటి నామినేషన్లు వేయలేదు.

కమ్యూనిస్టులను గెలిపించండి

నవ తెలంగాణ - పటాన్ చెరు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులను గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. శనివారం పటాన్‌చెరులోని శ్రామిక్ భవన్‌లో కిర్బీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టులను గెలిపించాలని, అప్పుడే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వాళ్లు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించేవాళ్లు కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులు లేకపోతే చట్టసభలలో ప్రజా సమస్యలపై ఏ మాత్రం చర్చ జరగదన్నారు. పటన్‌చెరులో సీపీఎం పోటీ చేస్తుందన్నారు. పటాన్చెరు ప్రాంత అభివృద్ధి కోసం సీపీఎంను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరులో కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పటాన్చెరులో కార్మికుల సమస్యలు రోజురోజు పెరుగుతున్నాయని, లేబర్ కోడ్‌లను కేంద్ర బీజేపీ గవర్నమెంట్ తెచ్చిందని, వాటిపై నిరంతరం పోరాడుతున్న పార్టీ సీపీఎం అని అన్నారు. పరిశ్రమల మూత, కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, గృహాల సమస్య, మంచినీటి సమస్య, రోడ్ల సమస్యలు, వీధి సమస్యలు, కాలనీ సమస్యలపై అవగాహన ఉండే వాళు కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు, మెట్రో రైలు కోసం సీఐటీయూ, సీపీఎం అనేక ఆందోళన కార్యక్రమాలు చేసిందన్నారు. పటాన్చెరు నుంచి సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, యూనియన్ నాయకులు వీఎస్ రాజు, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు రాకుండా విధులు నిర్వర్తించాలి

సంగారెడ్డి నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కె.పి. జయకర్

నవతెలంగాణ సంగారెడ్డి

ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ అత్యంత ముఖ్యమైనదని, సంబంధిత పర్యవేక్షణ బృందాలు అన్నివేళలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సంగారెడ్డి అసెంబ్లి నియోజకవర్గ వ్యయ పరిశీలకులు కె పి. జయకర్ అన్నారు. శనివారం సంగారెడ్డి నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు జయకర్ సంగారెడ్డి రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించారు. సహాయ వ్యయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్ , స్టాటిక్ సర్వైలెన్స్ టీం, వీడియో సర్వే లైన్స్ టీమ్‌లతో సమావేశం నిర్వహించారు. ఆయా టీమ్‌ల విధులు, నిర్వహిస్తున్న రికార్డులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఖర్చు విషయమై రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, వ్యయ పరిశీలన బృందం అభ్యర్థుల వ్యయంపై షాడో రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. ఎన్నికల వ్యయ నిర్వహణపై అవగాహన కల్పించారు. ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుండి ఏవైనా ఫిర్యాదులు అందిన వెంటనే తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. సహాయ వ్యయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ సర్వైలెన్స్, వీడియో సర్వై లైన్స్, తదితర బృందాల పనితీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అన్ని రికార్డులను పరిశీలించి బాగా చేస్తున్నారని కితాబు నిచ్చారు. సమీక్షలో సహాయ వ్యయ పరిశీలకులు సిద్ధారెడ్డి, అకౌంటింగ్ టీం హెడ్ శ్రీమతి ఇందిర, ఫ్లయింగ్ స్క్వాడ్ టీం హెడ్స్, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, వి వి టి బృందాల హెడ్స్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో రెండోరోజు 13 నామినేషన్లు

- సిద్దిపేటలో 6, సంగారెడ్డిలో 6, మెదక్‌లో ఒకటి
- జహీరాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్
- దుబ్బాకలో కాంగ్రెస్ అభ్యర్థి చెరకు శ్రీనివాస్‌రెడ్డి
- దుబ్బాకలో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు నామినేషన్ల దాఖలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నామినేషన్ల ప్రక్రియలో భాగంగా రెండోరోజు శనివారం నామినేషన్లు దాఖలయ్యాయి. సంగారెడ్డి జిల్లాలో ఆరు, సిద్దిపేట జిల్లాలో ఆరు, మెదక్ జిల్లాలో ఒకటి చొప్పున మొత్తం 13 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో ఆందోల్ నియోజకవర్గం నుంచి బేగరి ఆమోస్, కృష్ణ, జహీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ నామినేషన్ వేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా నాగాపురం వేణుగోపాల్, వరికుప్పల యాదగిరి, ఎస్‌యూసీఐ(సీ) అభ్యర్థిగా దేవయ్య పాలాడి నామినేషన్లు వేశారు. సిద్దిపేట జిల్లా నుంచి హుస్నాబాద్ నియోజకవర్గంలో కడ్తల అనిల్‌రెడ్డి స్వతంత్య్ర అభ్యర్థులుగా నామినేషన్ వేశారు. సిద్దిపేట నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థులుగా పిల్లి సాయి కుమార్, పైసా రామకృష్ణలు నామినేషన్ వేశారు. దుబ్బాక నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి ఎం. రఘునందన్‌రావు నామినేషన్ వేశారు. అదే విధంగా కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి కూడా నామినేషన్ వేశారు. అలాగే గోండి భుజంగం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు.

6న దూల్మిట్ట మండలంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచారం

నవతెలంగాణ-మద్దూరు

ఈ నెల 6న దూల్మిట్ట మండలంలోని సమ్మక్క సారలమ్మ టెంపుల్,రెడ్యా నాయక్ తండా,కూటిగల్, హనుమ తండా,దుబ్బ తండా, కొండాపూర్, బెక్కల్, బైరాన్‌పల్లి గ్రామాలలో జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎన్నికల ప్రచారానికి రానున్నట్లు దూల్మిట్ట బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి,శనివారం విలేకరులకు తెలిపారు,ఈ సందర్భంగా కొండాపూర్ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.మూడోసారి జనగామ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి,రేఖ శ్రీనివాస్, జాటోతు రేణుక కాల్ రామ్,సుజాత శ్రీనివాస్,మాజీ జెడ్పీటీసీలు పేరం బిక్షపతి,నాచగోని పద్మ వెంకట్ గౌడు, నాయకులు బండి చంద్రయ్య, విజయ్,నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ ప్రచారానికి స్పందన

నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ని యోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రచారానికి అడు గడుగునా అపూ ర్వ స్పందన లభిస్తుంది. గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి పోటీ చేస్తున్నడంతో పార్టీ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజాప్రతినిధులు భారీగా కదిలి వచ్చి గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంధాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు , జెడ్పిటిసిలు, ఎంపిటీసీలు సర్పంచులు , మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, కరుణాకర్ రెడ్డి,, వెంకట్ రెడ్డి, భారీ సంఖ్యలో పాల్గొని ఇంటింటి ప్రచారాన్ని చేపడుతున్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు.

ప్రజలు తమ ఓటును ప్రతి ఒక్కరు

సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ మిరు దొడ్డి

ప్రజలు తమ ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లు డబ్బుకు, మద్యానికి బానిసలు కాకుండా తమ ఓటును మీకు నచ్చిన వారికి వేయాలని మిరుదొడ్డి ఆర్ఐ రాజకుమార్ , కొండల్ రెడ్డి లు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా డబ్బులు ఇచ్చిన మద్యం పంచిన ఓటు మాత్రం అమ్ముకోవద్దని సూచించారు. తమకు నచ్చిన వారికి మాత్రమే ఓటు వేసి మీ అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిబ్బంది సుదర్శన్ వివో ఏ మహేష్ ,అంగన్వాడీ టీచర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

11న మాదిగల విశ్వరూప మహాసభ



నవ తెలంగాణ- దుబ్బాక

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్ పీఎస్) స్థాపించి 30 ఏళ్ళవుతున్న సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్స్‌లో మాదిగ, మాదిగ ఉప కులాల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు మాదిగ, ఎంఎస్ పీ సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ మల్లిగారి యాదగిరి తెలిపారు. ముఖ్యఅతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతున్నారని వెల్లడించారు. ఎంఆర్ పీఎస్ సీనియర్ నాయకులు ఇస్తారిగల్ల ఎల్లం, దొమ్మాట చిన్న రాజయ్య, సారంపల్లి లింగయ్య, చెక్కపల్లి సుధాకర్, చెక్కపల్లి రాములు, దొమ్మాట రఘు, ఇస్తారిగల్ల నవీన్, చెక్కపల్లి శ్రీనివాస్, లింగన్నపేట రాకేశ్ పలువురున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం లో నెలగొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ అభ్యర్థి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. శనివారం గజ్వేల్ సమీపంలో ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన అన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా గజ్వేల్ ఏమి అభివృద్ధి జరిగిందో శుక్రవారం నా పర్యటనలో పరిశీలన చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఎలాంటి అభివృద్ధి జరగలేదని నన్ను గెలిపిస్తే గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. గజ్వేల్ ప్రజలు నన్ను గెలిపించేందుకు అన్ని సామాజిక వర్గాలు గజ్వేల్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు తన ఇంటికి వస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని ముఖ్యంగా స్థానిక ప్రజా ప్రతినిధులను పట్టించుకోవడం లేదన్నారు. మంత్రి హరీష్ రావుకు గజ్వేల్ బాధ్యతలు అప్పజెప్పడంతో స్థానిక ప్రజాప్రతినిధులను మంత్రి పట్టించుకోవడంలేదని దీంతో ప్రజా ప్రతినిధులు అంట తన వైపు వస్తున్నారన్నారు. శనివారం గజ్వేల్ నియోజకవర్గం కు చెందిన ప్రజాప్రతినిధులు వివిధ సామాజిక వర్గాల చెందిన కార్యకర్తలు నాయకులు పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గాడి పల్లి శ్రీనివాస్, గాడి పల్లి అనూస్ తదితరులున్నారు.

కొత్తపల్లి పాఠశాలలో మాక్ పోలింగ్



నవతెలంగాణ-పాపన్నపేట

మండలం కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యా ర్థులకు ఎన్నికల నామినేషన్, పోలింగ్ విషయమై ఈవీఎంలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రయోగాత్మకంగా ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్ కార్యక్రమంలో సుమారుగా 240 మంది విద్యార్థులు పాల్గొనగా, ఐదుగురు (విద్యార్థులు) అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఎన్నిక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగగా కొత్తపల్లి కాంప్లెక్స్ గెజిటెడ్ హెచ్‌ఎంలు సురేందర్ గౌడ్‌తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు మాధవరెడ్డి, సోమశేఖర్, శ్రీనివాస్, మధు, తులసిరాం, దుర్గ రాములు, సుహాసిని, సంజీదాబేగం, స్వర్ణ, లలిలు ఎన్నికల తీరును పరిశీలించారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం



నవతెలంగాణ-వెల్దుర్తి

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇంటింట ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. శనివారం మండల పరిధిలో మంగళపర్తి యశ్వంతరావుపేట్ మన్నె వారి జలాల్పూర్ గ్రామాల్లో మండల నాయకులు వైసిపి సుధాకర్ గౌడ్, ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి తలారి మల్లేష్ నర్సింహారెడ్డి కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి విజయమే ధ్యేయంగా గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పథకాలను చదివి వినిపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీ బాధలు తీరుతాయన్నారు. ఆవుల రాజిరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-నార్సింగి

మండలంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం జోరందుకుంది. అన్ని పార్టీల ప్రచార రథాలు తిరగడం, పార్టీల నాయకులు ఇంటింటి ప్రచారం చేయడం మొదలైంది. పట్టణం లోని 14 వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణులు వార్డులోని ముక్కమ్మ ఆలయంలో కొత్త ప్రభాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో త్వరగా తిరిగి రావాలని, రాష్ట్రంలో, దుబ్బాక లో బీఆర్ఎస్ కు భారీ మెజార్టీ రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పార్టీ ఎన్నికల హామీ లను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృధి పనులను వివరించారు. కాంగ్రెస్‌కు యాభై సంవత్సరాలు అధికారం ఇచ్చి చూశామని ఇప్పుడు ఆరు డిక్లరేషన్ అని మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. ప్రచార కార్యక్రమంలో ఎంపిపి సబిత రవీందర్, ఎంపీటీసీ సత్యనారాయణ, ఉప సర్పంచ్ యోగి, పార్టీ పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు సుదీప్ గౌడ్, రైతు బంధు మండల అధ్యక్షుడు లింగా రెడ్డి, సొసైటీ చైర్మన్ శంకర్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు జీవన్, ఫరీద్, గణేష్, జమీర్, ముఖ్య నాయకులు శ్రీపతి రావు, నర్సింహా చారీ, నర్సింలు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడోసారి బీఆర్ఎస్‌దే విజయం



నవతెలంగాణ-చేగుంట : ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి మెజారిటీ సీట్లు వస్తాయని, కేసీఆర్‌ను మూడోసారి సీఎం అవుతాడని, సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు పేర్కొన్నారు. చేగుంట మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తామని, గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. అన్ని గ్రామాలలో గల్లి గల్లిలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నామని, ముఖ్యమంత్రి కేసీఆర్ దుబ్బాకను రెండు కళ్ళల్లో పెట్టి చూసుకుంటున్నారని, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఆరోగ్య మంత్రి హరీష్ రావు నాయకత్వంలో దుబ్బాక ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రస్తుత ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రస్తుతం పాఠశాలలను, అలాగే బస్తి దావఖానాలను ఏర్పాటు చేసుకుని ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ పార్టీ అని, ముఖ్యమంత్రి కేసీఆరేనని తెలిపారు.

చెరువులో కాలు జారి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-చేగుంట: ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి చెరువులో కాలుజారి చెరువులో పడి మృతి చెందిన సంఘటన చేగుంట మండలం కర్నాల్ పల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై హరీష్ గౌడ్, కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన కుర్ర పోచమ్మ చనిపోవడంతో మూడో రోజు కార్యక్రమంలో భాగంగా ఊర చెరువులో స్థానాలకని వెళ్లారు. కుర్ర రాజు ,30 సంవత్సరాలు కాళ్లు కడుక్కోవడానికి చెరువు నీటిలోకి వెళ్ళగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో మునిగిపోయాడు అక్కడే ఉన్న గ్రామస్తులు చెరువులోకి దిగి బయటకు తీసి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయాడు భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



నవతెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గ్రామాలు, పట్టణాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీని మూడోసారి గెలిపిస్తాయని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని తుజాల్ పూర్, తిరుమలపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే మదన్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డిలు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సునితా రెడ్డిలు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు భరోసాగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉంటుందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు కాంగ్రెస్ బీజేపీ నాయకుల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఆడపడుచుగా తనను దీవిస్తే ఐదు సంవత్సరాలు మీకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. తుజాల్పూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, జెడ్పిటిసి బాబ్యానాయక్, రాష్ట్ర నాయకుడు పైడి శ్రీధర్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ వెంకట నర్సింగరావు, సర్పంచ్ లు శ్రీరాములు, కవిత, కరుణాకర్, సేనాధిపతి, రవి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాల్దాస్ సత్య గౌడ్ నాయకులు, లలిత నర్సింగ్ సత్యం గౌడ్, శివకుమార్ కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భర్త కోసం భార్య ప్రచారం

ఇంటికి తిరుగుతున్న శివాణి రెడ్డి



నవతెలంగాణ-మెదక్

భర్త గెలుపుకోసం భార్య ప్రచారం చేస్తుంది. మీ ఇంటి ఆడ బిడ్డగా ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటేసి తన భర్త రోహిత్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను అభ్యర్తిస్తున్నారు. మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. మైనంపల్లి రోహిత్ సతీమణి శివాణి రెడ్డి శనివారం మెదక్ పట్టణంలోని 24, 25, 26, 27 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ చేయనున్న అభివృద్ధి పథకాలను వివరించారు. మైనంపల్లి రోహిత్ ప్రజలకు సేవ చేయడం కోసమే నియోజకవర్గాన్ని ఎంచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మెన్ కొండన్ సురేందర్ గౌడ్, న్యాయవాధి జీవన్ రావు, బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, కౌన్సిలర్ లు దాయర లింగం, ఆవారి శేఖర్, మాజీ కౌన్సిలర్ లల్లూ, మున్నా, ఎంఎస్ ఎస్ఓ సభ్యులు సంగమేశ్వర్, మైసన్, అబ్దుల్ నజీబ్, ఖైప్, షోయబ్, సఫాన్, హాజీ, బాబార్ బాయి, ఖాజా, హపీల్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా యాదగిరి



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల కేంద్రమైన కుమ్మర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ముఖ్య అతిథులుగా నర్సాపూర్ నియోజకవర్గ కుమ్మర సంఘం అధ్యక్షులు కుమ్మరి శంకరయ్య, నర్సాపూర్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కుమ్మరి గంగయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కుమ్మరి నాగయ్య, మండల అధ్యక్షులుగా కుమ్మరి యాదగిరి, మండల ఉపాధ్యక్షులుగా కుమ్మరి రమేష్, మండల ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి రవీందర్, మండల కోశాధికారిగా కుమ్మరి అనిల్, మండల ప్రచార కార్యదర్శిగా కుమ్మరి రామకృష్ణయ్య, మండల సహాయ కార్యదర్శి కుమ్మరి పెంటయ్య, మండల సోషల్ మీడియా అధ్యక్షులు కుమ్మరి దేవదాస్, మండల కార్యవర్గ సభ్యులుగా శివయ్య, వీరేశం, చెన్నయ్య వీరయ్య, యాదయ్యలను ఎన్నుకున్నారు. శంకరయ్య మాట్లాడుతూ కుమ్మరి పని చేసే వారికి పెన్షన్, కుమ్మరి బందు ఇవ్వాలన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం



నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రమైన కొల్చారంతోపాటు రాంపూర్, కిష్టాపూర్, పోతంశెట్టిపల్లి, వెంకటాపూర్, వసురాంతండా, అంసాన్ పల్లి, పోతిరెడ్డిపల్లి, నాయిని జలాల్పూర్, కొంగోడు, అప్పాజీపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, సుహాసిని రెడ్డి, శేష సాయి రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు పోతిరెడ్డిపల్లి సర్పంచ్ సువర్ణ, రమేష్, మాజీ ఎంపీటీసీ రూప్ల నాయక్, సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డితోపాటు నర్సింగ్ తాండ గిరిజనులు, పోతిరెడ్డిపల్లి గ్రామాస్తులు సుమారు150 మంది కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆవుల రాజిరెడ్డి మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పనున్నారన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఏ గ్రామాన్ని సందర్శించినా అభివృద్ధి కుంటుపడిందని దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, ప్రవీణ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని పైతర గ్రామానికి చెందిన కోరంపల్లి లక్ష్మి (40) గుండెపోటుతో శుక్రవారం అర్ధరాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న గ్రామ బీజేపీ కార్యకర్తలు పుట్టి ప్రకాష్, సురేష్‌లు నర్సాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీదర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన బాధిత కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకునేందుకు తనవంతు సహాయం రూ.5వేలు నగదును అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్షపతి, పున్నిదాస్, అంజనేయులు, ప్రవీణ్, మానయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం



నవతెలంగాణ-కౌడిపల్లి : తొమ్మిది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పాలనలో గ్రామాలలో అభివృద్ధి శూన్యమని మురళీధర్ యాదవ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ఇక ఉన్నయి కూడా అమ్ముకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందన్నారు. బీసీ బిడ్డను గెలిపిస్తే కనీసం ఈసారైనా అవినీతికి పట్టం కట్టిన వారవుతారని తెలిపారు. ఎన్నికల్లో బీజేపీ వైపు చదువుకున్న యువతీ యువకులు మొగ్గుచూపి వారి కుటుంబాలకు అవగాహన కల్పించి బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. శనివారం తునికి నల్ల పోచమ్మను దర్శించుకున్న మురళీధర్ యాదవ్ మొదటి రోజు కౌడిపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోడ రాజేందర్, కాజీపేట రాజేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామంలో సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బేగరి బాలరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతా లక్ష్మారెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. నీరుడి కృష్ణ, బాయికాడి మల్లేశం ,మంగలి శాం, నీరుడి చిన్న, బాయికాడి రవి, బాయికాడి చిన్న రవి, కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

ముత్యంరెడ్డి హయాంలోనే అభివృద్ధి



నవతెలంగాణ-నార్సింగి : ఇప్పటికీ స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి పనులే తప్ప నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి కనబడడం లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి యాదగిరి యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్‌లు తెలిపారు. పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఆదివారం దుబ్బాక నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం మండలానికి వస్తున్నారన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాచి స్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు కుమార్, మల్కయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయాలి



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రైవేట్ రంగంలో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్‌ను వెంటనే అమలు పరచాలని హెూలియో దాసరి మాజీ రాష్ట్ర కార్యదర్శి శాఖమూరి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం ఆయన నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు అన్ని రాజకీయ పార్టీలు దళితుల సమస్యలపై ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలన్నారు. శీతాకాల పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. 53 ఎస్సీ ఉపకులాలకు కుల ధ్రువీకరణ పత్రాలను ఆర్డిఓ ద్వారా జారీ చేయాలని ఆయన కోరారు. నాయకులు జగన్, వెంకటేశం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి

నవతెలంగాణ- కొల్చారం

కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలం పైతర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కోరంపల్లి షాదుల్ల తల్లి కోరంపల్లి లక్ష్మి (40) గుండె పోటుతో మరణించింది. విషయం తెలుసుకున్న ఆయన శనివారం నిర్వహించిన అంత్యక్రియలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దుబ్బాకలో మూడు నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-దుబ్బాక



నామినేషన్ ప్రక్రియలో భాగంగా రెండో రోజైన శనివా రం దుబ్బాక ఎమ్మెల్యే స్థానా నికి మూడు నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరిమా అగ్రవాల్ తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు, స్వతంత్ర అభ్యర్థి గొంది భుజంగం నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు వెల్లడించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందని ఆయన అన్నారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదల సంక్షేమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గాలికి వదిలినట్లు ఆయన విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9న ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాయిని యాదగిరి, సర్దార్ ఖాన్, నాయిని తిరుపతి, పత్తి మల్లారెడ్డి, నక్క రాములు, మల్లేశం తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలు కొత్త ప్రభాకర్‌రెడ్డిని గెలుపిస్తాయి

నవతెలంగాణ-తొగుట

సంక్షేమ పథకాలు దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలుపిస్తాయని గెలుపిస్తాయని ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాన్గల్ గ్రామంలో పోచమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మూడి కే కనకయ్య, యువజన ఉపాధ్యక్షులు మాదరం స్వామి, నాయకులు బత్తుల పరశురాములు,సంగు పల్లి పరశురాములు, బత్తుల రాజేశం,మాదారం బాలరాజు,మాదారం నవీన్ పార్టీ శ్రేణులు తది తరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు సేవ చేసే పార్టీ బీఆర్ఎస్

- బీజేపీ, కాంగ్రెస్ డమ్మీ పార్టీలు
- హోంమంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ-నర్సాపూర్



బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీలకు సేవ చేస్తోందని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని చాముండేశ్వరి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ముస్లింల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంటు, తాగు సాగునీటి సమస్యలు ఉండేవన్నారు. హైదరాబాదు నగరంలో హిందూ ముస్లింల అల్లర్లు జరిగేవన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో మైనార్టీ గురుకుల పాఠశాలు ఏర్పాటు చేసి పేద ముస్లిం విద్యార్థులను చదువుల కోసం విదేశాలకు పంపారన్నారు. సునీతాలక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి నర్సాపూర్ నియోజకవర్గంపై గడ్డపై టీఆర్ఎస్ జండా ఎగరవేయడం ఖాయమన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ జిల్లా కోఆప్ష న్ మెంబర్ మన్సూర్ మైనార్టీ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ హబీబ్ ఖాన్ షేక్ హుస్సేన్ నజీమ్ మిస్కిన్ అలీ అంజాద్ అడ్డు సలీం టీఆర్ఎస్ నాయకు లు నాగేష్ సత్యం గౌడ్ తొంట వెంకటేష్ రాజేష్ శశిధర్ రెడ్డి సంతోష్ రెడ్డి ఆ యా మండలాల సర్పంచ్లు ప్రజా పరిధిలో కార్యకర్తలు మైనార్టీలు పాల్గొన్నారు

తండ్రి గెలుపు కోసం తనయుడి ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-చేర్యాల: జనగామ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోసం ఆయన తనయుడు కొమ్మూరి రాకేష్ రెడ్డి శనివారం చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తాము చేపట్టే పథకాలను ఇంటింటా వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు అంతకుముందు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, ఎంపిటిసి సుంకరి శ్రీధర్ గౌడ్, దాసరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

హోరాహోరీ ప్రచారం

- ప్రజాదరణ పొందేందుకు పోటీ పడుతున్న బీఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థులు
- ప్రచారం ప్రారంభించని బీజేపీ





నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన మెదక్ అసెంబ్లీ ఎన్నికల తీరు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. నామినేషన్ల ఘట్టం కొనసాగుతున్న తరుణంలో ప్రధాన పార్టీల గెలుపు గుర్రాలు ప్రచార పర్వంలో దూసుకుపోతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులిద్దరూ గెలుపే లక్ష్యంగా ప్రజాదరణ పొందేందుకు పోటీపడుతూ ఇంటింటినీ పలుకరిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి ఇంకా ప్రచారం ప్రారంభించలేదు. మెదక్ నియోజకవర్గంలో 215043 ఓట్లు ఉండగా పురుషులు 102820, మహిళలు 112218, థర్డ్ జెండర్ 5 మంది ఉన్నారు. మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా మైనంపల్లి రోహిత్ రావు, బిజేపి అభ్యర్థిగా పంజా విజయ్ కుమార్ పేర్లను ఆయా పార్టీల అధిష్టానాలు ఖరారు చేశాయి. మెదక్ అసెంబ్లీ సెగ్మెంట్ ఎమ్మెల్యేగా తన వారసుడిని చూడాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ లో ఉన్న మైనంపల్లి తన కొడుకు రోహిత్ కు మెదక్ బీఆర్ఎస్ టిక్కెట్ కేటాయించాలని కోరుతూ విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి టిక్కెట్ కేటాయించారు. దీంతో అసంతృప్తికి గురై మైనంపల్లి హన్మంతరావు టిక్కెట్ రాకపోవడానికి కారకులైన మంత్రి హరీశ్ రావు పై సంచల వ్యాఖ్యలు చేశారు. అనంతరం కొద్ది రోజులకు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో రాజకీయ సమీకరణాల్లో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెదక్, మల్కాజ్గిరి టిక్కెట్లను మైనంపల్లి తండ్రీ కొడుకులు ఇద్దరికీ కేటాయించడం జరిగింది. మెదక్ సీటు కైవసం కోసం మంత్రి హరీశ్‌రావు, మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. మంత్రి హరీశ్ రావు సిద్దిపేటతో పాటు మెదక్ లో పద్మను గెలిపించేందుకు కృషి చేస్తుండగా, మైనంపల్లి హన్మంతరావు మల్కాజిగిరి తో పాటు మెదక్ లో రోహిత్ ను గెలిపించేందుకు కృషి చేస్తున్నారు. మెదక్ సీటు గెలుపు విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరీశ్ రావు, హన్మంతరావులు వ్యూహ, ప్రతివ్యూహాలు రచిస్తున్నారు.

పోటాపోటీగా ప్రచారం

మెదక్ నియోజకవర్గంలో ఈశాన్య ప్రాంతమైన నిజాంపేట్ మండలం రాంపూర్ గ్రామం నుంచి సెంటిమెంట్ గా ప్రారంభించిన ప్రచారం నామినేషన్ల ఘట్టం కొనసా గుతుండటంతో జో రందుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఇద్దరూ ఒకరిపై మరొకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేస్తు ప్రజల మన్నలను పొందుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని గుర్చి పద్మాదేవేందర్ రెడ్డి ప్రసంగిస్తుండగా, కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ వైఫల్యాలను, లోపాలను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలుపరిచే ఆరు గ్యారెంటీల గూర్చి ప్రజలకు వివరిస్తున్నారు. కుల సంఘాలతో పాటు బూత్ ల వారీగా ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. కాగా బీజేపీ అభ్యర్థిగా నిజాంపేట్ జెడ్పీటీసీని ఆ పార్టీ అధిష్టానం తాజాగా ప్రకటించగా, ఇంకా ప్రచారాన్ని ప్రారంభించలేదు.

ప్రజానాడి తెలిసినోళ్లకే పట్టాభిషేకం

మెదక్ ఎమ్మెల్యేగా గెలుపొందే అవకాశాలు బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరికీ సమానమైన అవకాశాలు ఉన్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నా రు. మెదక్ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు కొనసాగిన పద్మాదేవేందర్ రెడ్డికి నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉండటం, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తనవంతు కృషి చేయడం గెలుపుకు కలిసివచ్చే అంశమని చర్చించుకుంటున్నారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు యువకుడు కావడం, సోషల్ సర్వీసు పేరిట ప్రజలకు సేవలందిం చడం, రెండు సార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజల్లో వచ్చిన కొంత వ్యతిరేకత, పాలనలో మార్పు కోరుకోవడం, తండ్రి మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు ఉన్న పరిచయా లు రోహిత్ గెలుపుకు కలిసివచ్చే అంశమని చర్చించుకుం టున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల పనితీరు, జరిగిన అభివృద్ధి, మంచిచెడు వంటి అంశాలతో పాటు అభ్యర్థుల వ్యవహార శైలి, నాయకత్వ లక్షణాలను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ ప్రజానాడి తెలిసినోళ్లకే పట్టం కట్టేందుకు ఓటర్లు సిద్ధం అవుతుండటంతో పోలింగ్‌పై ఉత్కంఠత నెలకొంది.



బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీది అని దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్య మంత్రి కేసీఆర్ అని శనివారం గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో దాసరి ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ పంగ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ జె.వెంకటేష్ గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపి కృష్ణా గౌడ్, సమన్వయ సమితి సభ్యు లు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, వెంకట్ నర్సింహారెడ్డి, రఘు పతి రెడ్డి, చిన్న మల్లయ్య, బాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు నాయకులు రమేష్ గౌడ్ ,సర్పంచ్ బాల్ చంద్రం, చంద్రం, శివ కుమార్, మోహన్ బాబు, రామ గౌడ్ పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం



నవతెలంగాణ-మద్దూరు

జనగామ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని జనగామ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి అన్నారు. మద్దూరు మండలంలోని అర్జున్ పట్ల, వంగపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార సమన్వయ కమిటీల ఏర్పాటు కోసం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ఎలా పని చేయాలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి,వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం,ఎన్నికల పరిశీలకుడు పల్లా కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి,సర్పంచులు భీమ్ రెడ్డి మధుసూదన్ రెడ్డి,గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల నాయకులు పుట్ట వెంకట రమణారెడ్డి,డాకూరి తిరుపతిరెడ్డి,సింగపాక బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సారయ్య, యూత్ మండల అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జ్ లు పాకాల కిరణ్ కుమార్, మాచర్ల రఘు,తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ పార్టీకి ప్రజల బ్రహ్మరథం

నవతెలంగాణ-మర్కుక్: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చూచి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని, కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని కాంగ్రెస్, భాజపా నాయకుల మోసపూరిత మాటలను నమ్మొద్దని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పాములపర్తి, మర్కుక్, బావనందాపూర్, శివారు వెంకటాపూర్, దామరకుంట, కాశిరెడ్డిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలతో కలిసి కెసిఆర్‌కు మద్దతుగా శనివారం బైక్ ర్యాలీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల రైతు సమితి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, బారస బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, సీనియర్ నాయకులు హరిపంతులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్, సర్పంచులు భాస్కర్, నాగరాజు, మంజుల నర్సింలు, గాయత్రి బాల నర్సయ్య, ఆయా శాఖల డైరెక్టర్లు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-మిరు దొడ్డి



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలును చూసి ప్రజలు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నగరం రవి అన్నారు. శనివారం అక్బర్ పేట భూంపల్లి మండలం బేగంపేట, గుర్రాలపల్లి ,బొంపల్లి ,అక్బర్ పేట గ్రామాల్లో దుబ్బాక ఎమ్మెల్యే టిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఇంటిట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు గమనించి అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు. దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే దుబ్బాక ను మరింత అభివృద్ధి చేసుకోవడానికి బాగుంటుందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి శ్రీరాములు, గుండ శంకర్ ,ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు మంద చంద్రసాగర్, స్వరూప బుచ్చయ్య, పంజాల శ్రీనివాస్ గౌడ్, గ్రంధాల డైరెక్టర్ బోయ శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ బాలకృష్ణ, వెంకటరెడ్డి, కాలేరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొదటి నామినేషన్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా శనివారం కొహెడ మండలం గుండారెడ్డిపల్లె గ్రామానికి చెందిన కడితల అనిల్ రెడ్డి ఇండిపెం డెంట్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను సమర్పించారు.

పేదల కలలు సాకారం కావాలంటే కాంగ్రెస్ రావాలి

- కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పేద ప్రజల కలలు సాకారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో పొన్నం విజయభేరి యాత్ర నిర్వహించారు. హుస్నాబాద్ మండలంలోని బంజర్ పల్లి, కూచన పల్లి, పందిళ్ళ, పొట్లపల్లి గ్రామాల్లో పొన్నం ప్రభాకర్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు కేదం లింగ మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బోలిషెట్టి శివయ్య, మండల అధ్యక్షులు బంక చందు,వైస్ ఎంపిపి నిర్మల నర్సింహా రెడ్డి, వల్లపు రాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రో వీరన్న నాయక్, రిటైర్డ్ సిఐ దాసరి భూమయ్య,సీనియర్ నాయకులు వెన్న రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ అయిలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కల్లే పల్లి కావ్య వెంకట్ స్వామి, బండి కుమార్ గౌడ్, బూరుగు కిష్టా స్వామి, మాజి ఎంపిటిసి భాస్కర్ నాయక్, డా. ఎడులా పురం తిరుపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోషవేన శ్రీశైలం, విద్యా సాగర్ , దామోదర్, యాదవ రెడ్డి, గ్రామ శాఖల అధ్యక్షులు మామిడి రాజు, కుమార్ స్వామి, లావుద్య జవహర్ ,బషావెన్ రాజ్ కుమార్, అనిల్, రమేష్ నాయక్, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

- మెదక్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి

నవతెలంగాణ-పాపన్నపేట

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని మెదక్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి అన్నారు. శనివారం పాపన్నపేట మండల పరిధిలోని చీకోడ్ గ్రామంలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట శశిధర్ రెడ్డిగారు వారి కుమారుడు విశ్వక్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వడ్ల కుబేర్,పాపన్నపేట మండలం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చంద్రం బాబా గౌడ్,సర్పంచ్ తిరుపతి రెడ్డి గారు, ఎంపీటీసీ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, నాయకులు బాలయ్య, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీజేపీలను ప్రజలు నమ్మరు



- మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవతెలంగాణ -గజ్వేల్

కాంగ్రెస్ బిజెపిలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి తెలంగాణ సంక్షేమ పథకాలు అందినట్లు ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి ఇంటికి తిరిగి తెలంగాణ సంక్షేమ పథకాలను వివరించవలసిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో సారి గజ్వేల్ నుండి పోటీ చేయడంతో అభివృద్ధి మరింత జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, స్థానిక కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు నర్సింగారావు, మాజీ కౌన్సిలర్ స్రవంతి శ్రీనివాస్, అల్వాల శ్రీనివాస్, షరీఫ్, కొట్టాల శ్రీనివాస్, చింత శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, ఆకుల దేవేందర్, మామిడి శ్రీధర్, గాడి పల్లి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ చెందిన రాగుల రాజవ్వ వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. నిరుపేద కుటుంబ పరిస్థితి తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్ లు ఒక్కొక్కరు యాభై కిలోల బియ్యాన్ని అందజేశారు.నాయకులు సానాదుల బాల పోచయ్య, బడే రాజయ్య, రాగుల యాదయ్య, జెల్ల మహేందర్, రాగుల ఎల్లదాస్, మద్దెల కిషన్, బోజు నాగరాజు, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం బీఎస్పీతోనే సాధ్యం



నవతెలంగాణ-దుబ్బాక: బహుజన సమాజ్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమని బీఎస్పీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి సల్కం మల్లేశం యాదవ్ అన్నారు. బీఎస్ పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ప్రకటించిన బీ ఎస్ పీ ఎమ్మెల్యే అభ్యర్థుల రెండవ జాబితాలో సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోతారం గ్రామానికి చెందిన సల్కం మల్లేశం యాదవ్‌కు దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేశారు. శనివారం దుబ్బాక పురపాలిక పరిధిలోని రేకులకుంట మల్లన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు, బీఎస్ పీ ప్రచార వాహనాలకు పూజలు నిర్వహించారు. దుబ్బాకను ఏళ్ల తరబడి అగ్రవర్గాలే పాలిస్తున్నయని బహుజన బిడ్డనైన తనను గెలిపిస్తే బహుజనుల అభ్యున్నతికి కోసం కృషి చేస్తానన్నారు. బీఎస్ పీ నియోజకవర్గ అధ్యక్షుడు జింక సంజీవ్,ఇన్చార్జ్ అనాజిపూర్ సంజీవ్,ఉపాధ్యక్షుడు జీడిపల్లి రమేష్,ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్,సుద్దాల రాజు పలువురు పాల్గొన్నారు.

అన్న రావాలి.. ఘన విజయం సాధించాలి



నవతెలంగాణ-తొగుట: ప్రభాకరన్న సంపూర్ణ ఆరోగ్యం తో క్షేమంగా తిరిగి రావాలని, రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. దుండగుని దాడిలో హత్యా యత్నంకు గురై హైదరాబాద్‌లోని యశోదా ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని వేంకట్రావుపేట గ్రామంలో వేణుగోపాల స్వామి, వెంక టేశ్వర దేవాలయంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణు లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షు డు పులిగారి శివయ్య,ఆత్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుతారి రాములు,ఈదుగాళ్ళ పర్శరాములు,సీనియర్ నాయకులు డబ్బికారి పెంటోజీ,పాల లక్ష్మీనారాయణ జీడిపల్లి మోహన్ రెడ్డి,సిరిసిల్లా రాజేష్, పాత్కుల బాలయ్య, బెజ్జన మైన కనకరాజు, కల్లెపు నరేష్ కుమార్, గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చేర్వాపూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక:

దుబ్బాక పురపాలిక పరిధిలోని చేర్వాపూర్ 6 వ వార్డులో కౌన్సిలర్ మూర్తి సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కేసీఆర్ సర్కారు అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేర్వాపూర్ వార్డులో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గన్నె భూమిరెడ్డి, రొట్టె రాజమౌళి, బండి రాజు, అధికం బాలకిషన్ గౌడ్,వడ్లకొండ శ్రీధర్, ఎల్లారెడ్డి, దొమ్మాట భూపాల్, ఆలేటి చంద్రమౌళి శ్రీరామ్ సంగీత, మహేష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో అందరికీ లాభం

- కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి ఒక్కరికి ఉపయోగపడతాయని, అన్ని వర్గాలు లబ్ధి చెందుతారని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. శనివారం ఉదయం వాకింగ్ చేస్తేన్న ప్రజలను ఆయన కలసి తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో అన్ని వర్గాల వారికి లబ్ది జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో సీ ఎం కేసిఆర్ అందరినీ మోసగించారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, రైతులకు రుణమాఫీ చేయలేదని అన్నారు. రైతుల కోసం ప్రాజెక్టులు కట్టినామని అంటున్న సీఎం, వాటి నిర్మాణంలో నాణ్యత పాటించలేదని, దాని మూలంగా అవి కుంగుతున్నాయని అన్నారు. ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-చేర్యాల



జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని శనివారం చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల ఏకానందం ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాల గూర్చి ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశం గౌడ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, ఉప సర్పంచ్ మీస రవితేజ, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కొంగరి గిరిధర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికొండ సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలో ప్రతి ఉద్యోగి బాధ్యతగా మెదలాలి

- నియోజకవర్గం ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వెంకదేశ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ అసెంబ్లీ ఎన్నికల లో ప్రతి ఉద్యోగి బాధ్యతగా మేదులు కోని ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు దోహదపడాలని నియోజకవర్గం ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ వెంకదేశ్ సూచించారు. శనివారం ఐఓసి కార్యాలయంలో ఎం సి సి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి , ఎస్ ఎస్ టి, వి.వి.టి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా నిర్లక్ష్యంగా విధులకు గైరాజరైన, విధులు సక్రమంగా నిర్వహించకున్న , ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలలో రుట్ నెంబర్ 6,9, 14లను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అట్టి సెక్టోరల్ అధికారులకు మీ మండల పరిధిలోని రూట్ లలో ప్రత్యేకత సంతరించుకున్నందునను అట్టి దానిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా సిసిటీవీలో రికార్డు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బెన్ శాలొమ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నందగోకుల్‌లో వరిపంట కోత ప్రయోగం

నవతెలంగాణ-నిజాంపేట



మండలంలోని నందగోకుల్ గ్రామంలో కొమ్మిడి లక్ష్మి వ్యవసాయ క్షేత్రంలో 1425 సర్వే నంబరులో వరి పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఐదు మీటర్ల పొడవు, ఐదు మీటర్ల వెడల్పు (5ఐ5) అనగా 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వరి పంటను కోసి నూర్పిడి చేయగా 18.782 కిలో గ్రాముల దిగుబడి వచ్చింది. దీనిని బట్టి రైతుకి 28 నుండి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఈ పంట కోత ప్రయోగాన్ని మెదక్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కృష్ణయ్య పర్యవేక్షించారు. కార్యక్రమంలో డివిజనల్ ఉప గణాంక అధికారి వెంకటేశం మండల ప్రణాళిక గణాంక అధికారి సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కొండాపూర్



కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అందుబాటులో లేకపోవడం... ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ తెలిపారు. మల్కపూర్, కుతుషియపెట్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ యువకులు శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చింతా ప్రభాకర్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. దశరథ్, శ్రీనివాస్, అనిల్ కుమార్, సమీ, మసూద్, సలీం, ఆశు, సమీ, ఉస్మాన్, రహెమాన్, సిద్ధిక్, నాగేష్, వెంకటేష్, రవి, గణేష్, జగన్, శాబీర్, మల్లేష్, అజ్మద్దిన్, గోపాల్, మహేష్ బీఆర్ఎస్‌లో చేరారు.

చింతన్న గెలుపే లక్ష్యం



నవతెలంగాణ-సదాశివపేట

చింతన్న గెలుపే లక్ష్యంగా పని చేస్తామని చింత సాయినాథ్ యువ సైన్యం సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు రవి అన్నారు. గణేష్ గడ్డ వరకు పాదయాత్ర చేసి తొలి దేవ దేవుడి ఆశీస్సులు పొందడానికి యువ సైన్యం శనివారం బయలుదేరింది. అనంతరం ఆయన మాట్లాడుతూ చింతాప్రభాకర్ అధికారంలో లేకున్నా అభివృద్ధి ఫలాలు గడప గడప అందించారని తెలిపారు. ప్రజల మధ్యలో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్‌ను గెలిపించాలని చింత సాయినాథ్ తెలిపారు. పాదయాత్రలో చింత సాయినాథ్ యువ సైన్యం గురు, నరేందర్ రెడ్డి, సురేష్ చంద్రారెడ్డి, అశ్విన్, రాజ్ కుమార్, నరోత్తం రెడ్డి, నరేష్, సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ బూత్ కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండలంలోని సలాక్‌పూర్, మర్మముల, ధర్మారం గ్రామాలలో మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్,బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాల రాజు యాదవ్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, మండల ఇంచార్జ్ ఇష్టమైన కనకచంద్రం,మాజీ సర్పంచ్ మేక మల్లేశం,నాయకులు సత్య నారాయణ గౌడ్ ,పుల్లూరి రాజు, వేచరేని కనకయ్య, తదితరులు పాల్గొన్నారు

రెండోరోజు రెండు నామినేషన్ల దాఖలు




నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గానికి శని వారం ఆర్డీవో కార్యక్రమం లో రెండు నామినేషన్లు స్వతంత్ర అభ్యర్థులు రిటర్నింగ్ అధికారికి అందజేశారు. సిద్దిపేట పట్టణానికి చెందిన పైసా రామకృష్ణ, చిన్న కోడూరు మండలం కమ్మర్లపల్లి గ్రామానికి చెందిన పిల్లి సాయి కుమార్‌లు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లకు దాఖలు చేశారు.

పాలు ఇతర పాల ఉత్పత్తులకు మంచి డిమాండ్



పిఏసిఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి

నవ తెలంగాణ-మిరు దొడ్డి

పాలు ఇతర పాల ఉత్పత్తులపై మంచి డిమాండ్ ఉందని పిఏసిఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి అన్నారు. శనివారం ప్యాక్స్ ఆధ్వర్యంలో డైరీ పామ్ లబ్ధి దారులకు చెక్కులను దుబ్బాక డీసీసీబీ బ్రాంచ్ మహేందర్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువ రైతులు రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. డైరీ, పౌల్ట్రీలకు విరివిగా రుణాలు అందించడం జరుగుతుందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులైన చుక్క శ్యామవ్వ, నీల బాగయ్యలకు ఒక్కరికి రూ.379000చొప్పున చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రాజు కార్యదర్శి భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.

ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు లేదు



మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవ తెలంగాణ-గజ్వేల్

ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు లేదని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. శనివారం గజ్వేల్ మండలం శేరిపల్లి గ్రామం నుంచి కాంగ్రెస్, బీజేపీలో చెందిన పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంక్షేమ పథకాలతో పార్టీల కార్యకర్తలు, నాయకులను ఆకర్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువ రచయిత్రుల సమ్మేళనానికి విద్యార్థినులు



నవతెలంగాణ-చేర్యాల

హైదరాబాద్‌లో తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే యువ రచయిత్రుల సమ్మేళనంలో పాల్గొనడానికి విద్యార్థులు తరలివెళ్లారు. కవిత్వం రాయడంలో మెళకువలు నేర్చుకోవడానికి శనివారం చేర్యాల మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలు వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సునిత తెలిపారు. సమ్మేళనానికి తరలి వెళ్లిన వారిలో తెలుగు అధ్యాపకులు అడ్డ గూడ ఉమాదేవితో పాటు విద్యార్థినీలు ఎం.లత, కే. దీపిక, ఎం. ప్రసన్న, ఏ.శ్రావణి, జి. మమత, బి.చందన, బి.స్రవంతి, జి. భువనేశ్వరి, ఎం.శిరీష, బి.పూజిత, ఆర్. సాయి ప్రసన్న, సిహెచ్.మనూష బి. పూజ, బి. అంకిత, పి. పూజిత, కే. కీర్తి ప్రియ, ఆర్. అనూష, పి. హేమ, జి. శిరీష, శివలయ, కే. శైలజ ఉన్నట్లు పేర్కొన్నారు.

100 రోజుల్లో ఆరు గ్యారంటీల అమలు



నవతెలంగాణ-బెజ్జంకి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాడిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని వడ్లూర గ్రామంలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ సభకు కవ్వంపల్లి సత్యనారాయణ హజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో గ్రామస్తులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరగా కవ్వంపల్లి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులను విస్మరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని..కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఉద్యమకా రులను సముచిత స్థానం కల్పిస్తూ సుమారు 250 గజాల ఇళ్ల స్థలం అంద జేస్తుందని కవ్వంపల్లి తెలిపారు. అంతకుముందు గ్రామంలో మండల కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆరు గ్యారంటీలపై ఇంటింటా ప్రచారం నిర్వహించా రు.మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హజరయ్యారు.

బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



నవతెలంగాణ-బెజ్జంకి : మండల కేంద్రంతో పాటు కల్లెపల్లి, పెరుకబండ గ్రామాల్లోని పలువురు కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హజరై బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయా పార్టీల శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

మోసం చేసిన బీఆర్ఎస్‌ను ఓడించాలి



సిద్దిపేట ఎన్నికల బరిలో ప్రజా సంఘాల ఉమ్మడి అభ్యర్థిని నిలుపుతాం

విద్యార్థి,ప్రజా సంఘాల నాయకులు

నవ తెలంగాణ-సిద్దిపేట

పదేళ్ల కాలంలో విద్యార్థులను, ప్రజలను, నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీని ఈ ఎన్నికల్లో ఓడించాలని విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు ఓటర్లను కోరారు. శనివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా సంఘాల నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య, శంకర్, శ్రీకాంత్, కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో ప్రజలను, నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు చూపించకుండా అనేక ప్రలోభాలకు గురి చేస్తోందని మండిపడ్డారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీతో నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతారో చెప్పాలని ప్రశ్నించారు. సిద్దిపేట అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ప్రగల్బాలు పలికే మంత్రి హరీశ్ రావు నియోజక వర్గంలోని గ్రామాల్లో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి ఏమిటో తెలపాలని కోరారు. ప్రాజెక్టుల, రైల్వే లైన్, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాల పేరుతో దళిత, బహుజనుల భూములను తీసుకొని పూర్తిస్థాయి నష్ట పరిహారం అందించకుండా నష్టపరిచి, వారిని కూలీలుగా మార్చారని దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో సుదీర్ఘ కాలంగా విద్యార్థి నిరుద్యోగ, ప్రజల పక్షాన కొట్లాడే వ్యక్తిని ప్రజా సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా బరిలో దింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు విజయ్ ,రాజ్ కుమార్, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు దుర్గ రాములు, శేఖర్, మహేష్, యుగెందర్, శివ, వెంకటేష్, ప్రణయ్, వెంకట్, అగస్టిన్, జనార్దన్, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాట్‌లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



నవ తెలంగాణ - సిద్దిపేట : నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (క్యాట్)లో సీబీఎస్ఈ రంగదాంపల్లి బ్రాంచ్ శ్రీ చైతన్య విద్యార్థులు తమ సత్తాను చాటారు. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అన్నీ పోటీ పరీక్షల్లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి విజయదుందుభి మోగిస్తారని, విద్యార్థుల తెలివితేటలకు పదును పెడుతూ వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి అభినందించారు. ఒలంపియాడ్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి 96 మంది విద్యార్థులు మొదటి లెవెల్‌లో ఉత్తీర్ణత సాధించి, సెకండ్ లెవెల్ పరీక్షకు అర్హత సాధించడం జరిగిందన్నారు. మ్యాథ్స్‌లో 26 మంది, ఫిజిక్స్‌లో 17మంది, కెమిస్ట్రీ లో 53 మంది విద్యార్థులు ప్రతిభను చాటారని తెలిపారు. అర్హత పొందిన విద్యార్థులను డిజి ఎం లక్ష్మణరావు, ఆర్ ఐ రాజు, కోఆర్డినేటర్ నాయుడు, అకాడమిక్ డీన్ రాజేంద్రప్రసాద్, సి బ్యాచ్ ఇన్చార్జి అశోక్, ఎస్ బ్యాచ్ ఇన్చార్జి హనుమాన్, మహాలక్ష్మి, సరిత, ఏవో రాము ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

వైఖరి ప్రకటించాకే సమావేశానికి రావాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో ప్రజా సంఘాలు ఆదివారం చేపట్టే సమావేశానికి వస్తున్న జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, రైతు రుణ విమోచన సమితి డైరెక్టర్ పాపిరెడ్డిల వైఖరిని స్పష్టంగా ప్రకటించి సమావేశానికి హాజరు కావాలని గౌడ గౌడ సంఘం స్టేట్ జేఏసీ మహిళ నాయకురాలు పూదరి రాజేశ్వరి డిమాండ్ చేశారు. హుస్నాబాద్‌కు వస్తున్న కవ్వ లక్ష్మారెడ్డి, రైతు రుణ విమోచన సమితి డైరెక్టర్ పాపిరెడ్డి ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా పదవులు అనుభవించారన్నారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే విధంగా ప్రవర్తించడం మానుకోవాలన్నారు. తమ వైఖరి స్పష్టం చేయకపోతే కచ్చితంగా మిమ్మల్ని అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. కేసీఆర్‌కు అత్యంత దగ్గర వ్యక్తిగా ఎక్కడున్నా లక్ష్మారెడ్డి అని పలకరించే స్థాయిలో ఉండి దిగజారుడు పనులు మానుకోవాలన్నారు. పాపిరెడ్డి ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా చేసి ఇయ్యాల బీఆర్ఎస్ పార్టీ మీద బురద చల్లడానికి మీరు చేస్తున్న ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ, మిమ్మల్ని అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీల హుస్నాబాద్ మండల ఫోరం అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకురాలు బొమ్మగాని అనురాధ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ -దుబ్బాక/దుబ్బాక రూరల్

దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా పలు గ్రామాల్లో మండల ఇన్చార్జి యెల్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఆరేపల్లి,గంభీర్ పూర్,శిలాజి నగర్, వెంకటగిరి తండాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించామన్నారు. ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,సర్పంచులు శెట్టి సంతోష్ లక్ష్మి కృష్ణం రాజు, కరికె భాస్కర్, మాదూరి శ్రీనివాస్, పాతులోతు పెంటమ్మ బాలకిషన్, తౌడ శ్రీనివాస్, ఎంపీటీసీ లచ్చమ్మగారి రామిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పోలబోయిన నారాగౌడ్, మూర్తి కరుణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ దుబ్బాక మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన గర్గకుంట లింగయ్య (73) అనారోగ్యంతో బాధ పడుతూ శుక్రవారం మృతి చెందాడు. బుధవారం బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట వార్డు సభ్యులు బుల్లె సత్తయ్య, సుధాకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ చారి సీనియర్ నాయకులు ఆకుల అనిల్, దేవి శ్రీను తదితరులున్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుండారం గ్రామానికి చెందిన కొంపల్లి సంజీవ్ ఇటీవల ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యుడు ఓరుగంటి ఆనంద్‌తో కలిసి జీడబ్ల్యూఏసీ, ఎన్ఆర్ఐ ప్రతినిధి స్వామి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తమవంతు సహాయంగా రూ.35 వేల చెక్కును అందజేసి మృతుని కుటుంబానికి చేయూతనం దించారు. గుండారం, పెరుకబండ గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రజల ఆశీర్వాదంతో నా గెలుపు ఖాయం

నవతెలంగాణ-జహీరాబాద్

ప్రజలందరి ఆశీర్వాదంతో ఈ ఎన్నికల్లో తన గెలుపు ఖాయమని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. పట్టణంలోని 19,20, 21,22 వార్డ్‌ల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఇంటింటా వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టీఎస్ఐడీసీ ఛైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ మహంకాల్ సుభాష్ గుప్తా, అల్లాడి నర్సింలు, మహమ్మద్ తంజీంలతో కలిసి ఈ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, అరుణ్ ,మహమ్మద్ తంజీం, నామరవి కిరణ్, మాజీ మున్సిపల్ ఛైర్మెన్‌లు, కౌన్సిలర్‌లు, పార్టీ వార్డు అధ్యక్షులు, మహిళా నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



'ఎస్వీ' కళాశాలలో ఫ్రెషర్స్ డే

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్వీ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాతగం తెలుపుతూ ఫ్రెషర్స్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కెరియర్ గైడెన్స్ కౌన్సిలర్ డాక్టర్ టీసీఎస్ చరణ్ సింగ్ హాజరై విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. ఇంటర్మీడియట్ తర్వాత విద్యార్థులకు కెరియర్ అవకాశాల గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నూతన విద్యార్థులకు ఆర్థిక స్వాగతం చెబుతూ ఉత్తమ స్థాయిలో మార్కులు సాధించా లన్నారు. అకాడమిక్ సమస్యల నుంచి ఎలా విజయం సాధించాలో విద్యార్థులకు వివరించారు. ఎస్వీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మెన్ డాక్టర్ అరుణ కుమార్ రాజా, జనరల్ సెక్రెటరీ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గతేడాది ఉత్తవ ం ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రతీ అధికారి, సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో శనివారం ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రూపేష్ డీపీఓ, డీసీఆర్‌బీ, ఐటి సెల్, పోలీసు కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్స్, తదితర వింగ్స్ అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, ఎవరికి కేటాయించిన వర్క్‌ను వారు సక్రమంగా నిర్వర్తిస్తూ వర్క్ పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం చూపరాదని, వివిధ పోలీసు స్టేషన్స్ లలో సిబ్బంది విధి నిర్వహణలో సుదూర ప్రాంతాలలో ఉంటారని, వారికి సంభందించి ఎలాంటి బిల్లులు, ఇంక్రిమెంట్ వంటివి మరేఇతర వర్క్ పెండింగ్ లేకుండా చూడా లన్నారు. వివిధ వింగ్ లతో మాట్లాడుతూ ఎప్పటి వర్క్ అప్పుడు పూర్తి చేస్తూ పని భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఎలాంటి సమాచారం అడిగిన వెంటనే స్పందించే విధంగా ఉండాలన్నారు. అత్యాధునిక సాంకేతికత అందుబాటులో వున్న ఈ తరుణంలో సిబ్బంది ప్రతీ విషయంపై అవగాహన కలిగి తమ నైపుణ్యతను మెరుగుపుచ్చుకొవలన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పై పట్టు సాదించి, టైపు రైటింగ్ లో నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, రమేష్ ఇన్‌స్పెక్టర్ డీసీఆర్‌బీ, శ్రీదేవి ఇన్‌స్పెక్టర్ కమ్యూనికేషన్స్, డీపీఓ, వివిధ వింగ్స్‌కు చెందిన సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఎన్నికల నిర్వాహణకు కట్టుదిట్టమైన చర్యలు



నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లాలో శాసనసభ ఎన్నికల నిర్వహణలో ఏ విధమైన లోపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ ఏ శరత్ అన్నారు. జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని శనివారం సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నామినేషన్లు సమర్పించేం దుకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన వసతులు అన్ని అందుబాటులో ఉంచాలన్నారు. హెల్ప్ డెస్క్ ద్వారా సహాయం అందిం చాలని, అవసరమైన దరఖాస్తు ఫారాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా, నియమ నిబంధనలు అన్ని అమలయ్యేలా చూడాలన్నారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు సమర్పి ంచే నామి నేషన్ పత్రాలను తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరి శీలిం చాలని, చెక్‌లిస్ట్ ఆధారంగా సరిచూసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట జహీరాబాద్ రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి, పోలీస్ అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

'వారంటీ లేని ఆరు గ్యారంటీలు మనకొద్దు'

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

'కాంగ్రెస్ పార్టీ వారంటీ లేని ఆరు గ్యారంటీలు మనకొద్దు.. కేసీఆర్ సంక్షేమ పథకాలే ముద్దు' అని ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలంలోని రుద్రార్ గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు వారంటీ లేదని.. కాబట్టి కారుకు ఓటెద్దాం.. రూ.400 కే గ్యాస్ సిలిండర్ తీసుకుందాం అన్నారు. బీఆర్ఎస్ మరోమారు అధికారంలోకి రాగానే లావని పట్టాదారులకు పట్టాలిచ్చి పూర్తి హక్కులు కల్పించనుందని తెలిపారు. భూమి లేని నిరుపేదలు ఆకస్మికంగా మంణిస్తే.. వారికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమాను అమలు చేస్తామన్నారు. ఆసరా పెన్షన్లు రూ.5016 వరకు పెంచుతామ న్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఖేడ్ ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. దళిత బంధును ఈ నియోజకవర్గంలోనే పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని 95 మందికి 9 కోట్ల 50 లక్షల రూపాయలను అందించినట్టు గుర్తు చేశారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగి.. మరిన్ని సంక్షేమ పథకాలు రావాలంటే మరోమారు బీఆర్ఎస్‌నే ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మనూర్ మండల ఎంపీపీ కొంగరి జయశ్రీ మోహన్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు కుమ్మరి పరమేష్, పార్టీ మనూర్ మండలాధ్యక్షులు విఠల్‌రావు, సర్పంచ్ సువర్ణ ప్రభాకర్, బొరంచ సర్పంచ్ కవిత పండరి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీఆర్ఎస్ విజయానికి సంపూర్ణ సహకారం
- చిన్న తరహా పరిశ్రమల సమాఖ్య తీర్మానం

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి ఇటు యాజమాన్యాలకు అటు కార్మికుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో గత ప్రభుత్వాల హయాంలో నిత్యం లాకౌట్లు, విద్యుత్ కోసం ధర్నాలతో పారిశ్రామిక రంగం దినదిన గండంగా ఉండేదని.. నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పరిశ్రమ మూడు షిఫ్టుల్లో పనిచేస్తూ, కార్మికులు ఓవర్ టైం చేస్తూ ఆనందంగా ఉంటున్నారన్నారు. శుక్రవారం సాయంత్రం



పటాన్‌చెరు పట్టణం లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన చిన్న తరహా పరిశ్రమల సమాఖ్య ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక రంగం నుండి వచ్చిన తనకు కార్మికుల సమస్యలు, పరిశ్రమల యాజమా న్యాలు ఎదుర్కునే సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రధానంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమలపై ఆధారపడి వేలాదిమంది కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ పారిశ్రామిక రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి వేల కోట్ల రూపాయలు నిధులు అందించడంతోపాటు సులభతర అనుమతుల ప్రక్రియను ప్రారంభించారన్నారు. పటాన్‌చెరులో చిన్న తరహా పరిశ్రమల కోసం టీఎస్ఐఐసి ద్వారా ప్లాట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు చిన్న తరహా పరిశ్రమల సమాఖ్య ఎమ్మెల్యే జీఎంఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు నగేష్ కురుమ, శ్రీధర్‌చారి, అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ రావు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-కొండాపూర్

మల్కపూర్, కుతుషియపెట్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ యువకులు శ్రీధర్‌రెడ్డి అధ్వర్యంలో శనివారం చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి చింతా ప్రభాకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దశరథ్, శ్రీనివాస్,అనిల్ కుమార్,సమీ, మసూద్, సలీం, ఆశు, సమీ, ఉస్మాన్, రహెమన్, సిద్దిక్, నాగేష్, వెంకటేష్, రవి,గణేష్,జగన్,శాబీర్, మల్లేష్,అజ్మద్దిన్, గోపాల్, మహేష్ తదితరులు ఉన్నారు.

సరిహద్దులో పటిష్ట భద్రత ఉండాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాలపై పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని పోలీస్, రెవెన్యూ, ఎన్నికల టీం అధికారులు సమన్వయంతో తనిఖీలు చేపట్టాలని ఎన్నికల అబ్జర్వేషన్ ఆఫీసర్ విజయ్ కృష్ణ అన్నారు. హుసేల్లి, మల్గి, కర్ణాటక సరిహద్దు చెక్‌పోస్టులను డీఎస్పి రఘుతో కలిసి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంబంధిత రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్నికల నిబంధన మేరకు పకడ్బందీగా వాహనాల తనిఖీలు చేపట్టాలన్నారు. వారి వెంట హద్నూర్ ఎస్సై రాము నాయుడు, డిప్యూటీ తహసిల్దార్ రాజి రెడ్డి, ఎంపీడీఓ వెంకట్ రెడ్డి, అధికారులు నాగభూషణం, ఆయా అధికారులు ఉన్నారు ..

'జహీరాబాద్'లో మొదటి నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో మొదటి నామినేషన్ దాఖలు అయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ ఏ.చంద్రశేఖర్ మొదటగా నామినేషన్ వేశారు. ఈ మేరకు శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందించారు. సర్వమత ప్రార్థనల అనంతరం నామినేషన్ వేసినట్టు చంద్రశేఖర్ తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలో తన విజయాన్ని ఎవరు కూడా ఆపలేరన్నారు. ఇక్కడ ప్రధానంగా భూముల సమస్యలు ఉన్నాయని.. వాటన్నింటినీ తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గంలో మొదటి నామినేషన్ వేశామని.. గెలుపు కూడా అలానే ఉంటుందన్నారు. అభ్యర్థికి ప్రతిపాదకుడిగా అనంత నవీన్ కుమార్‌తో పాటు డాక్టర్ విజయ రెడ్డి, జాఫర్, రాజేష్ అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో నందీశ్వర్ గౌడ్ ప్రచారం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని జిన్నారం, మంగంపేట ,ఊట్ల, రాళ్లకత్వ, రాళ్లకత్వండ, సోలక్పల్లి, దాది గూడెం, శివానగర్, అండూర్, ఇమామ్‌నగర్ గ్రామాల్లో పటాన్చెరువు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి టి.నందీశ్వర్ గౌడ్ శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆ పార్టీ నేతలు ప్రతాపరెడ్డి, కురుపల్ నర్సింగరావు, రాజిరెడ్డి, జిన్నారం మండల బీజేపీ శ్రేణుల బృందాలతో కలిసి ప్రచారం చేపట్టారు. భారీగా ప్రచారాన్ని శనివారం చేపట్టారు. జిన్నారంలో ప్రచార రథాలను ప్రారంభించి నందీశ్వర్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రమేష్, సుధాకర్, జగన్ రెడ్డి, మంగంపేట శ్రీకాంత్, సీత రాజు, మహేష్ యాదవ్, వెంకటేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు చూసి ఓటెయండి

నవతెలంగాణ-గుమ్మడిదల



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు.. ఎమ్మెల్యే తీసుకువచ్చిన నవరత్నాల పథకాన్ని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో జీఎంఆర్‌ను గెలిపించాలని నల్లవెల్లి ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధి లోని నల్లవల్లి, కొత్త పల్లి, నాగిరెడ్డి గూడెం గ్రామాల్లో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గూడెం మహిపాల్ రెడ్డిని మూడోసారి గెలిపించుకుంటే ఇక్కడి గ్రామాలను రాష్ట్రంలోనే అత్యాధునిక హంగులతో ఆదర్శంగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన కాజీపల్లిలో గల 181 సర్వేనెంబర్ భూముల్లో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను శనివారం కూల్చివేసినట్టు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ తెలిపారు. అక్రమంగా ఎవరైనా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నవతెలంగాణ

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోసారి దీవించండి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి మూడోసారి పోటీ చేస్తున్న ముఖ్య మంత్రి కేసీఆర్‌ను మరోసారి దీవిం చాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే బృహత ప్రణాళికతో ముందుకు వెళ్లామని ముఖ్యమంత్రి ఇప్పటికే సూచించిన విషయాన్ని గుర్తు చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం అపూర్వ స్పందన వస్తున్నదన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు డిపాజి ట్లు కూడా దక్కే అవకాశం లేదన్నారు.కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలన్నారు. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జాకీర్, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, నాయకులు నవాజ్ మీరా, రమేష్, శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌కు నేడు కోదండరామ్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్‌లోని వైశ్యాభవన్ వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) నిర్వహించే సమావేశానికి తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు ప్రొ.కోదండరామ్ హాజరవుతున్నట్టు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి ఋణ విముక్తి కమిషన్ మాజీ సభ్యులు కవ్వ లక్ష్మారెడ్డి, ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ పాపిరెడ్డి, ప్రొఫెసర్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొంటార న్నారు. విద్యావంతులు, ఉద్యమకారులు, యువకులు, నిరుద్యోగులు, మహిళలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బొల్లారంలో బీజేపీకి షాక్

ముగ్గురు కౌన్సిలర్లలో ఇద్దరు బీఆర్ఎస్‌లోకి..



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలో బీజేపీ కౌన్సిలర్లు, ఓ కో ఆప్షన్ సభ్యుడు ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. బీజేపీ కౌన్సిల ర్లు సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు రంగారెడ్డి, సీనియర్ నాయకులు నారాయణ యాదవ్ తదితరులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌పటాన్చెరువు అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీజేపీకి ఉన్న ముగ్గురు కౌన్సిలర్లలో ఇద్దరు బీఆర్ఎస్‌లో చేరడంతో.. అక్కడ ఆ పార్టీపై తీవ్ర ప్రభావం పడనుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, సీనియర్ నేత శంకర్ యాదవ్, కొలను రోజా బాల్‌రెడ్డి, హన్మంతు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షాన నామినేషన్లకు సిద్ధమవుతున్నాం



నవతెలంగాణ-న్యాల్‌కల్

రైతు సమస్యలపై నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వాలకు గుణ పాఠం చెప్పేలా.. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రైతుల పక్షాన నామినే షన్లు వేయ డానికి సిద్ధమవుతున్నట్టు రైతు నాయకులు మామిడిగి రాజిరెడ్డి, సంజీవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రేజింతల్‌లో రైతులకు కలిసి శనివారం చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సమస్యలపై పోరాటాలకు రైతులందరం కలిసికట్టుగా ముందుకు పోదామన్నారు. నిమ్జ్ భూమి రైతులు, చక్కెర ఫ్యాక్టరీ క్రషింగ్, స్థానికులకు ఉద్యోగాలు కల్పించడంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశా యన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో వారిక తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో రైతులు బి.శేఖర్, జైపాల్, వైద్యనాథ్ తదితరులు ఉన్నారు.

భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్‌గౌడ్ ఆధ్వ ర్యంలో మండల పరిధిలోని పెద్దాపురం గ్రామానికి చెందిన సుమారు 600 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ ఎస్, బీజేపీని వీడి.. శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జగ్గారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో జె. సత్యనారాయణ గౌడ్ మాజీ ఎంపీపీ, పత్తి చంద్రయ్య మాజీ మెంబెర్, చంద్ర గౌడ్ మెంబెర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

కొండాపూర్ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-కొండాపూర్

కొండాపూర్ గ్రామానికి సంబంధించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, సర్పంచ్, గ్రామా ధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. చింతా ప్రభాకర్ గెలుపు కోసం చేపట్టాల్సిన ప్రచారం వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా లింగంపల్లి తిరుపతి రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు మ్యాకం విటల్, గ్రామాధ్యక్షుడు రవి, నాగయ్య, సత్యానందం, శ్యామ్ రావు, ప్రవీణ్, ప్రభుదాస్గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చెరకు రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

- పది రోజుల్లో 'ట్రైడెంట్' గురించి తాడోపేడో తేలుస్తాం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్



నవతెలంగాణ-జహీరాబాద్

స్థానిక ట్రైడెంట్ పరిశ్రమ యజమాన్యం చెరకు రైతులకు బకాయి డబ్బులను చెల్లించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని.. ఇప్పటికే రాతపూర్వకంగా ఇచ్చిన హామీ మేరకు రైతుల బకాయిలన్నింటిని చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.శరత్ అన్నారు. ఈ విషయమై స్థానిక ఆర్డీఓ వెంకటరెడ్డితో కలిసి షుగర్ క్రేన్ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికీ రైతులకు రూ.8.94 కోట్లు ట్రైడెంట్ యాజమన్యాం చెల్లించాల్సి ఉందన్నారు. ఈ విషయమై ఇప్పటికే పరిశ్రమ యజమాన్యానికి ఆర్ఆర్ యాక్ట్ కింద నోటీసులు ఇచ్చామన్నారు. తదుపరి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి.. పది రోజుల్లో పరిశ్రమ యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు పరిశ్రమను వేలం వేసేందుకు అన్ని విధాల చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే చట్టపరంగా ఇవ్వాల్సిన నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. అయినప్పటికీ యజమాన్యం నుంచి సరైన విధంగా సమాధానం రావడం లేదని ఇది మంచి పరిణామం కాదని హెచ్చరించారు. యాజమాన్యానికి కావాల్సిన సమయమంతా ఇచ్చామని.. అయినప్పటికీ బకాయిలు చెల్లించడంలో విఫలమైంద న్నారు. ఈ కార్యక్రమంలో క్రేన్ కమిషనర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'అందోల్' నుంచి నలుగురు మంత్రులు..



నవతెలంగాణ-జోగిపేట

1952లో ఏర్పడిన అందోల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు నలుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా తమ సేవలను అందించారు. కాంగ్రెస్ పార్టీ తరపున 1967,1972,1978 సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా గెలిచిన సిలారపు రాజనర్సింహ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. 1985, 1994లో టీడీపీ తరపున గెలిచిన మల్యాల రాజయ్య రాష్ట్ర ఆర్థిక, గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. మరోసారి తెలుగుదేశం పార్టీ తరపున 1998 ఉపఎన్నిక, 1999 జనరల్ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన పి. బాబూ మోహన్ కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. 1989, 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచిన సీ.దామోదర రాజనర్సింహ మొదటగా ప్రాథమిక విద్యాశాఖ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రిగా పదవులను చేపట్టారు.

గీతంను సందర్శించిన భవన్స్ విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని భవన్స్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రమం 12వ తరగతి విద్యార్థులు శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. విద్యా పర్యటనలో భాగంగా వచ్చిన 130 మందికి పైగా విద్యార్థులు గీతం ప్రాంగ ణంలోని మౌలిక సదుపాయాలు, ప్రయోగ శాలలు, క్రీడా సౌకర్యాలు, నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్గా పిలిచే గ్రంథాలయం, ఇతర సౌకర్యాల గురించి సమగ్ర అవగాహనను ఏర్పరచు కున్నారు. అలాగే గీతం అధ్యాపకులతో ముఖాముఖి చర్చించి, తమ భవిష్యత్తు చదువు కొనసాగింపు ప్రణాళిక, ఎంపిక చేసుకోవాల్సిన కోర్సులపై ఓ అవగాహనకు వచ్చారు. గీతం కార్యకలాపాలు, అందజేస్తున్న ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, సైన్స్, హ్యూమానిటీస్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ వంటి వివిధ కోర్సుల వివరాలను కూడా భవన్స్ విద్యార్థులు తెలుసుకున్నారు. సందర్శనను మరింత ఆకర్షణీయంగా, సమాచార సేకరణకు వీలు కల్పించేలా చేయడానికి భవన్స్ విద్యార్థులను మూడు బృందాలుగా విభజించి, ఆయా ఇంజనీరింగ్ విభాగాలలోని ప్రత్యేకత, విద్యార్థులు నిర్వహిస్తున్న క్లబ్బులు, వారు తయారు చేసిన పలు సాంకేతిక నమూనాలను చూపించారు. ఆయా విభాగాలకు చెందిన వివరాలను అధ్యాపకులు సంక్షిప్తంగా భవన్స్ విద్యార్థులకు వివరించారు.



విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జోగిపేట మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ధనలక్ష్మి అన్నారు. అందోల్ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చట్టాలపై అవగాహనను ఏర్పరచుకోవాలని, ముఖ్యంగా పోక్సో చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్యాయం జరిగితే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. చక్కటి క్రమశిక్షణను అలవర్చుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఆనంతరం విద్యార్థుల వసతి గృహాన్ని, డైనింగ్ హాల్‌ను పరిశీలించి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థిణులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, న్యాయవాది నర్సింహులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చు



నవతెలంగాణ-జహీరాబాద్

క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జె సీతారామరాజు అన్నారు. స్థానిక గాయత్రీ జూనియర్ కళాశాల విద్యార్థులు షట్కార్ కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ వెల్కమ్ పార్టీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి నేడు ప్రముఖ డాక్టర్‌గా మీ ముందు నిలిచాను అంటే.. దానికి క్రమశిక్షణ, నిబ్దతతో కూడిన విద్యను నేర్చుకోవడమే కారణమన్నారు. గాయత్రీ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సంపాదించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. కళాశాల అధ్యక్ష కార్యదర్శులు శివన్న, డాక్టర్ సిద్ధనలు, ప్రిన్సిపల్ శాంతకుమార్ మాట్లాడుతూ.. తమ కళాశాలలో చేరుతున్న విద్యార్థులకు చదువుపట్ల ఉన్న ఉత్సాహాన్ని చూసి.. తమ అధ్యాపకులు కూడా నిరంతర విద్యను బోధిస్తున్నారన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, క్రీడల్లో రాణించిన వారికి బహుమతులను ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు అధ్యాపకులు కృష్ణ చైతన్య, మజ్జిగ మహేష్, నాగరాజు, మహేష్, వెంకట్, సంగీత, లక్ష్మి, సరస్వతీ, సాయిబాబా, చంద్రశేఖర్, శివకుమార్ కాంత రెడ్డి జ్యోతి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అందోల్ మండలంలో కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-జోగిపేట

మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష దామోదర్ అందోల్ మండల పరిధిలోని నాదలాపూర్, మాసానిపల్లి గ్రామాల్లో శనివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివరాజ్, పద్మనాభ రెడ్డి, జగన్ రెడ్డి, మధు సూదన్ రెడ్డి,రమేష్ గౌడ్,అశోక్,కృష్ణ, నర్సింహులు, రాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బేటీ బచావో.. బేటీ పడావో'పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-కంది

మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ చేర్యాల పాఠశాలలో జిల్లా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. డీహెచ్ఈ డబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి మాట్లాడుతూ.. బాలల హక్కులు, బాలల చట్టాలు, అక్రమ రవాణా, పోక్సో ఏసీటీ-2012, బాల్య వివాహ నిషేధ చట్టం 2006, రైట్ టు ఎడ్యుకేషన్, ఏసీటీ-2009, ఆన్‌లైన్ సేఫ్టీ గురించి వివరించారు. అలాగే బాలల ఆరోగ్య జాగ్రత్తలు, బాల కార్మికుల నివారణ, బాలల హెల్ప్‌లైన్ నెంబర్స్-1098, మహిళా హెల్ప్ లైన్ నెంబర్స్-181, 100 గురించి.. అదేవిధంగా బాలలు తీసు కోవాల్సిన జాగ్రత్తల గురించి అవాగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, జిల్లా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ విశాల, ఫైనాన్షియల్ లిట్రసీ హానిషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలకతీతంగా సేవలందించే నాయకుడు సతీష్ అన్ననే గెలిపిద్దాం

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

పార్టీలకతీతంగా సేవలందించే నాయకుడు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్ననే ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని రెండో వార్డులో శనివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. హుస్నాబాద్‌లో అభివృద్ధి సతీష్ కుమార్ తోనే సాధ్యమైందన్నారు. ఇంటింటికి బీఆర్ఎస్ మేనిఫెస్టో పంపిణీ చేస్తూ వొడితల సతీష్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు బొజు రమాదేవి రవీందర్, వాల సుప్రజ నవీన్ రావు, పెరుక భాగ్యరెడ్డి ,గూళ్ళ రాజు, బొజ్జ హరీష్, గంధె చిరంజీవి మణిహాస్ శ్రీనివాస్ స్వరూప, శ్రీనివాస్, రాజేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సతీమణి అరుణ



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జనగామ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సతీమణి కొమ్మూరి అరుణ అన్నారు. మండలంలోని లద్నూర్ గ్రామంలో జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేసిన అరాచక పాలన ప్రజలు ఎన్నికల్లో తిప్పికొడతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో పెట్టిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, కొండాపూర్ ఎంపీటీసీ ఇస్తావత్ నముకు,పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, రైతు సంఘం నాయకుడు దాసరి పద్మా రెడ్డి, మాజీ సర్పంచులు మేక మల్లేశం, రామడుగు బాలరాజు, జీడి కంటి సురేష్, నాయకులు ఊట్ల శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే సంక్షేమ ఫలాలు

నవ తెలంగాణ-మిరుదొడ్డి



బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఎంపీపీ గజ్జల సాయిలు, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు సర్పంచ్ పుష్ప భాగులు అన్నారు. మండలంలోని లక్ష్మీ నగర్, ఆరేపల్లి, ధర్మారం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కొత్త ప్రభాకర్ రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తోట కమలాకర్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి నంట బాపురెడ్డి , వల్లాల సత్యనారాయణ ,సిద్ది భారతి భూపతి గౌడ్ దుర్గారెడ్డి. సుకూరి లింగం ,ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

కేసీఆర్ విజయానికి కృషి చేయాలి

నవతెలంగాణ-జగదేవపూర్



కేసీఆర్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ కోరారు. మండల కేంద్రమైన జగదేవపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళ విభాగం మండల అధ్యక్షులు జగదేవపూర్ ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి కుంకుమ బొట్టు పెట్టి మహిళలకు సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపిపి బాలేశం గౌడ్, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు కావ్య దర్గయ్య, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కవిత శ్రీనివాస్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి , కొండపోచమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-వర్గల్



మండలంలో మీనాజీపేట్, తునికి మక్త గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ బీజేపీని నమ్మి ఓటు వేస్తే అంధకారంలోకి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వేలూరి వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి బాలమల్లు యాదవ్, ఉప అధ్యక్షులు తుమ్మ గణేష్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలు సంతోష వెంకటేశం, స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాయి

నవ తెలంగాణ-మిరు దొడ్డి



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నగరం రవి అన్నారు శనివారం అక్బర్ పేట భూంపల్లి మండలం బేగంపేట గుర్రాలసోడ్ బొంపల్లి అక్బర్ పేట గ్రామాల్లో కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు గమనించి అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి శ్రీరాములు గుండ శంకర్ ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు మంద చంద్రసాగర్ స్వరూప బుచ్చయ్య పంజాల శ్రీనివాస్ గౌడ్, గ్రంధాల డైరెక్టర్ బోయ శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ బాలకృష్ణ, వెంకటరెడ్డి, కాలేరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజేందర్ రెడ్డి

నవ తెలంగాణ-సిద్దిపేట



బదిలీ ఉత్తర్వులు అందుకొని రిలీవ్ కానీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విజేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బిల్లులను, డి.ఎ లను వెంటనే విడుదల చేయాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు-పదోన్నతుల ప్రక్రియ అర్థాంతరంగా ఆగడం దురదృష్టకరమని, ఎంతో మంది ఉపాధ్యాయులు పదోన్నతులు-బదిలీల కొరకు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తుంటే అధికారుల అలసత్వం, కొందరు ఉపాధ్యాయుల అత్యాశ-అత్యుత్సాహం వల్ల తీరని నష్టం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ అధ్యక్షులు జి.విష్ణు, ప్రధాన కార్యదర్శి జి.లింగారెడ్డి, జిల్లా కౌన్సిలర్స్ శ్రీనివాస్, రాజేందర్, బాల్ రాజు, రాందాస్, భైరారెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, ఉపాధ్యాయులు రాజు, కృష్ణ మణి, సరస్వతి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి అయా పార్టీల ముఖ్య నాయకుల చేరికలు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంతో పాటు గుండారం,దాచారం గ్రామంలోని బీఆర్ఎస్,బీజేపీ,బీఎస్పీ పార్టీల ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి శనివారం తెలిపారు.మండల కేంద్రానికి చెందిన వార్డ్ సభ్యుడు, బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి లింగాల శ్రీనివాస్,పురుషుల పోదుపు సంఘాధ్యక్షుడు బోనగం రమేశ్,గుండారం మున్నూర్ కాపు సంఘాధ్యక్షుడు సూరం తిరుపతి పలువురు బీఆర్ఎస్,బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఒగ్గు దామోదర్, రొడ్డ మల్లేశం, మంకాల ప్రవీన్, మెట్ట నాగారాజు, మానాల రవి, రంగోని రాజు, కర్రావుల శంకర్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,జెల్లా ప్రభాకర్,ఇస్కిల్ల ఐలయ్య, బండిపల్లి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

డీవీ రావుకు ఘన సన్మానం

తెలంగాణ డేటా ఎంట్రీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఏఐసీసీ,రాష్ట్ర ఇంచార్జీ మాణిక్ రావు థాక్రే నుండి ప్రశంసలందుకున్న దోనే వెంకటేశ్వర్ రావును కరీంనగర్ జిల్లాధ్యక్షుడు,మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.భారత దేశంలోని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో మానకొండూర్ నియోజకవర్గానికి డీవీ రావు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని కవ్వంపల్లి హర్షం వ్యక్తం చేశారు.

ఇందిరా గాంధీని గెలిపించిన చరిత్ర మెదక్‌కు ఉంది

కాంగ్రెస్ నేత సురేందర్ గౌడ్



నవతెలంగాణ-మెదక్ : ఇందిరా గాంధీని గెలిపించిన చరిత్ర ఉన్న మెదక్ గురించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆలోచిస్తున్నారన్నారని కాంగ్రెస్ నేతలు సురేందర్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ తో బేరం కుదరక బీఆర్ఎస్ పార్టీలో చేరిన కంటారెడ్డి తిరుపతి రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు కాంగ్రెస్ ద్రోహులని మండిపడ్డారు. కంటారెడ్డి తిరుపతి రెడ్డి, మామిళ్ల ఆంజనేయులు ఎక్కడ అడుగు పెడితే అక్కడ నాశనమే అని, ఇలాంటి వారిని బీఆర్ఎస్ లో ఎలా చేర్చుకున్నారని మండిపడ్డారు. హరీశ్‌రావు, పద్మలను ఎన్నో మాటలు తిట్టిన అవకాశవాదులను బీఆర్ఎస్‌లో ఎలా చేర్చుకున్నారని తెలిపారు. హరీశ్ రావు, పద్మ కు ఆ ఇద్దరి నేతల చేరికతో దరిద్రం చుట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థిపై అనుచిత వ్యాఖ్యలు, అబద్ధపు మాటలు మానుకావాలని హెచ్చరించారు. మామిళ్ళ ఆంజనేయులు 5వ వార్డులో బీఆర్ఎస్ కు మెజార్టీ కల్పించే దమ్ముందా అని సవాల్ విసిరారు. మెదక్ ప్రజలకు చైతన్యం వచ్చిందని, అన్నీ ఆలోచిస్తున్నారని తెలిపారు. ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. మెదక్ లో అభివృద్ధి చేస్తే ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ లు రాజలింగం, శేఖర్, న్యాయవాది జీవన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హఫీజ్, అశోక్, స్వామి నాయక్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు రాంపూర్ సర్పంచ్ రాజీనామా

గత ఐదేళ్లుగా నిధులు రావడం లేదని ఆరోపణ



నవతెలంగాణ-కొల్చారం : మండలంలోని రాంపూర్ గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ పట్నూరి రామ్ రెడ్డి శనివారం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలం నుంచి తమ గ్రామానికి ఎలాంటి నిధులు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మిషన్ భగీరథ నీరు ఇవ్వడం లేదన్నారు. తమ గ్రామంలో ఉన్న కంకర క్రషర్ నుంచి కంకరతో పాటు మట్టిని సైతం హైదరాబాద్ వరకు తీసుకెళ్తున్నారే తప్ప తమ గ్రామంలో రోడ్లు వేయడం లేదన్నారు. కనీసం ప్రయాణికుల సౌకర్యార్థం కోసం బస్టాండ్ నిర్మించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు గ్రామంలో పనిచేసిన బిల్లులు విడుదల కావడంలేదని మరోసారి ఎమ్మెల్యే మదన్ రెడ్డికి టికెట్ వస్తే బిల్లులతోపాటు నిధులు మంజూరు అవుతాయని ఆశపడడం జరిగిందన్నారు. కానీ చివరి సమయంలో అధిష్టానం ఎమ్మెల్యే మదన్ రెడ్డిని పక్కన పెట్టి సునీత లక్ష్మారెడ్డికి టికెట్ ఇవ్వడం సరైంది కాదని అందుకోసం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గతంలో తాము కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చానని తిరిగి కాంగ్రెస్ గూటికే చేరుతానని స్పష్టం చేశారు.

మ్యానిఫెస్టోలో మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలిపే అంశం

నవతెలంగాణ-బెజ్జంకి : మండలాన్ని యథావిధిగా తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపే అంశాన్ని మేనిఫెస్టోలో పొందుపర్చుతామని కరీంనగర్ జిల్లా బూత్ స్థాయి అధ్యక్షుడు,మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ గంగాడి క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రైతు ఎండ్ల బండి చౌరస్తా వద్ద బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు అధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీజేపీ కార్యాలయాన్ని గంగాడి క్రిష్ణారెడ్డి ప్రారంభించారు.బెజ్జంకి మండల ఎన్నికల ఇంచార్జీ ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి,కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,రాష్ట్ర సీనియర్ నాయకులు చాడ వెంకటరెడ్డి, జిల్లా నాయకులు బుర్ర మల్లేశం,మండల ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి అనిల్ రావు,ముషికే మహేందర్,బామండ్ల జ్యోతి,బండిపల్లి సత్యనారాయణ,తూముల రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీష్‌కు గిరిజనుల అండ

హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌కు గిరిజన ప్రజానీకం అండగా నిలుస్తామని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని బల్లు నాయక్ తండాలో ఎంపీపీ ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజనులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గిరిజన తండాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశాడన్నారు. సీఎం కేసీఆర్ తండాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీలను కేటాయించి అభివృద్ధి చేశారన్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకొని తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్దామన్నారు. సర్పంచ్ రజిత, బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అందరికీ దళిత బంధు, గొర్లు, ఎందుకు రాలేదు

హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్



నవతెలంగాణ వర్గల్

మండలంలోని గౌరారంలో శుక్రవారం రాత్రి ఈటెల రాజేందర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బీసీ బిడ్డలను నిండు మనసుతో ఓటు వేసి గెలిపించాలన్నారు. గౌరారం గ్రామంలో ఇప్పటి వరకు అందరికీ దళితబంధు, గొర్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. హుజూరాబాద్‌లో తనను ఓడించడం కోసం ప్రతి దళిత కుటుంబానికి పది లక్షల రూపాయలు ఇచ్చారు, గొల్ల కుర్మ కులస్తులకు గొర్లు పంపిణీ చేసి దేవుడి పై ప్రమాణం చేయించినా నాకు ఓటు వేసి గెలిపించారన్నారు. అనంతరం గ్రామ దేవతల ఆలయాన్ని దర్శించుకొని గ్రామంలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. బీజేపీ అధికార ప్రతినిధి వర్గల్ మండల ఇంచార్జ్ నందన్ గౌడ్, శ్రీరామ్ శ్రీకాంత్, మహేందర్ యాదవ్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు పూదరి ప్రశాంత్ గౌడ్, మంకి యాదగిరి బీజేపీ కార్యకర్తలు దేవేందర్ రెడ్డి, శ్రీమంతులచారి, శ్రీనాద్, శ్రీకాంత్, శ్రీశైలం, కుమార్, నవీన్, రాము, నిఖిల్, పవన్ జిల్లా, మండల పదాధికారులు మోర్చా అధ్యక్ష పదాధికారులు, ముదిరాజు కులస్తులు పాల్గొన్నారు.

దుబ్బాక అభివృద్ధి రఘునందన్ రావు తోనే సాధ్యం



నవ తెలంగాణ-దుబ్బాక/దుబ్బాక రూరల్

9 ఏళ్లుగా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్యమని నిజంగా దుబ్బాక అభివృద్ధి ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావుతోనే సాధ్యమని పీఏసీఎస్ డైరెక్టర్, బీజేపీ సీనియర్ నాయకులు చెలుకల మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక మండల పరిధిలోని పెద్దచీకోడు గ్రామంలో బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించామన్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే రఘునందన్ రావు విజయం ఖాయమైనట్లుగా తెలుస్తుందన్నారు. బీజేపీ బూత్ అధ్యక్షుడు నాంపల్లి, శక్తి కేంద్రం ఇంచార్జ్ భూపాల్ రెడ్డి, అమృతోజి సాయికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

నవ తెలంగాణ దౌల్తాబాద్

ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ నవంబర్ 11 న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మల్లుగారి యాదగిరి అన్నారు. మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో ఛలో హైదరాబాద్ కర పత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్య సాధన అనేది మాదిగ మరియు ఉపకులాల సుదీర్ఘకాల ఆకాంక్ష అని విద్యా,ఉద్యోగ, సంక్షేమ,రాజకీయ రంగాల్లో అమలు అవుతున్న ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలను జనాభా ప్రాతిపదికన ఎస్సీలలోని అన్ని కులాలకు పంచాలనేదే ఎంఎస్ఎఫ్,ఎంఎస్ఎఫ్ లక్ష్యమన్నారు. అందుకు ఎస్సీ వర్గీకరణ ద్వారానే తప్ప మాదిగ ఉపకులాల ప్రజలకు విద్యా,ఉద్యోగ,సామాజిక, ఆర్థిక,రాజకీయ రంగాల్లో అభివృద్ధిలోకి రావడానికి వేరే మార్గం లేదన్నారు. 76 ఏళ్ళ స్వాతంత్ర్య భారతంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి,ఎందరో ముఖ్యమంత్రులు మారారు,ప్రధానమంత్రులు మారారు కానీ మాదిగ ఉపకులాల తలరాత మాత్రం మారలేదన్నారు. ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ విధానం వల్ల మాదిగ ఉప కులాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని 1965 లోనే కేంద్ర ప్రభుత్వం నియమించిన లోకూర్ కమీషన్ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని గుర్తు చేసారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు, దొమ్మాట ఉప సర్పంచ్ ఈదన్నగారి సింహాచలం,బోగ్రోల్ల స్వామి,చిన్నమూతి ప్రవీణ్,ఆశనోల్ల వంశీ, బిక్కండ్ల రమేష్,ఈదన్నగారి అజయ్,బాలుగారి పరుశరాములు, కొమ్ము రాకేష్, ఈదన్నగారి శ్రీకాంత్,రమేష్ దేవిగారి అంజి తదితరులు పాల్గొన్నారు.

చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో శనివారం కాంగ్రెస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్‌ల పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని, అటు దేశంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ దుబ్బాక మండలాధ్యక్షుడు కొంగరి రవి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఆకుల భరత్, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

గజ్వేల్ సోషల్ మీడియా ఇన్చార్జిగా కొమ్ము నవీన్ కుమార్

నవతెలంగాణ-ములుగు

తెలుగు మండల పరిధిలోని శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కొమ్ము నవీన్ కుమారును గజ్వేల్ సోషల్ మీడియా ఇన్చార్జిగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఎఫ్‌టీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అందజేశారు. బీఆర్ఎస్ పార్టీకి నమ్మకంగా పనిచేస్తున్న కొమ్ము నవీన్ కుమార్‌ను వంటేరు ప్రతాప్ రెడ్డి అభినందించారు. తనపై పార్టీ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని గజ్వేల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ కొమ్ము నవీన్ కుమార్ అన్నారు. ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడే వారికి పార్టీ ఎప్పటికైనా గౌరవిస్తుందని ఆయన అన్నారు.

విరాళాలు రూపంలో ఆర్థిక సహాయం

నవ తెలంగాణ-దౌల్తాబాద్

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియల్ గ్రామానికి చెందిన సూధనమైన అరవింద్ కుటుంబానికి గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు విరాళాలు సేకరించి రూ.11,150లను శనివారం వారి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధైర్య పడవద్దని తామంతా అండగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్ ,సర్పంచ్ సూరంపల్లి శ్యామల కుమార్,ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంభగ యాదగిరి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ షాదుల్లా, వార్డ్ మెంబర్ స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తింటి స్వామి, షేక్ షాదుల్లా, పాల బాబా, పోతరాజు, భాస్కర్, సోషల్ మీడియా అధ్యక్షుడు గుంటి బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మాజీపేటలో బీజేపీ నాయకుల ప్రచారం

నవ తెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 6,7 ,8, 9 వార్డుల్లో బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావుకు మద్దతుగా బీజేపీ శ్రేణులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.దుబ్బాక అభివృద్ధి రఘునందన్ రావు తోనే జరుగుతుందన్నారు.కమలం గుర్తుకు ఓటేసి రఘునందన్ రావును గెలిపించాలని అభ్యర్థించారు.బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేశ్ గౌడ్, దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి,నాయకులు ప్రవీణ్ కుమార్,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

రాష్ట్ర ముదిరాజ్ మహాసభ సంఘం ఉపాధ్యక్షులు నాచారం దేవాలయం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి

నవతెలంగాణ జగదేవపూర్

రాష్ట్రంలోని బీసీలందరి అభ్యున్నతే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని లిరాష్ట్ర ముదిరాజ్ మహాసభ సంఘం ఉపాధ్యక్షులు నాచారం దేవాలయం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. శనివారం జగదేవపూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీసీ సంఘాల నాయకులు సర్పంచ్ లు, ఎంపీటీసీ లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న జగదేవపూర్ మండల కేంద్రంలో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కొండపోచమ్మ దేవాలయం నుండి పర్యటన చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఈరోజు బీసీ బిడ్డ అని నీకు గుర్తుకొచ్చిందా ఇన్ని రోజులు బీసీ బిడ్డ మీ కంటికి కనబడలేదా అని ఎదేవా చేశారు. వెనకబడిన కులాలన్నింటిని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. గత పాలకులు బీసీలకు విద్యను పూర్తిగా దూరం చేశారన్నారు. 70 ఏళ్ల కాలంలో రాష్ట్రంలో కేవలం 19 గురుకులాలు మాత్రమే ఏర్పాటు చేశారని, టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక 261 గురుకులాలు ఏర్పాటు చేసిన



ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ సబ్బన్న వర్గాలకు న్యాయం చేసిన ప్రభుత్వం ఉంది అంటే అది బిహారీస్ ప్రభుత్వమే అని తెలిపారు సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు సామాజిక న్యాయం జరుగుతూ జరగడం లేదు అని ప్రతి ఒక్కరికి తెలుసు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అయిన తరువాత సబ్బండ వర్గాలకు ఎస్టీ ఎస్టీ బీసీ వర్గాలకు న్యాయం చేసిన ఘనత సీఎం కేసీఆర్ అని తెలిపారు రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ సంఘాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్న బీసీలు అని సూచించారు ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్నటువంటి బీసీ సంఘాలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతు బాగుపడే ఉద్దేశంతోనే రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి గురు లక్ష్మి పథకం బీసీ బందు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్ అన్నారు దాంట్లో భాగంగా బీసీలే ఎక్కువ ఉన్నారని తెలిపారు. అన్ని వర్గాలు టిఆర్ఎస్ వింటే ఉన్నారని పేర్కొన్నారు బీసీ సంఘాలు ఆర్థికంగా ఎన్నికలను ఉద్దేశంతోనే బీసీ బందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసిన ఘనత కేసీఆర్ అని పేర్కొన్నారు గజ్వేల్ నియోజకవర్గం లో 60 సంవత్సరాల నుండి జరిగిన అభివృద్ధి ఈ తొమ్మిది సంవత్సరాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. ఏ ప్రభుత్వం ఏర్పడిన బీసీలను పట్టించుకునే పాపను పోలేదు అన్నారు. ఈరోజు బీసీలకు అండగా ఉన్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు. లక్ష మెజార్టీ లక్ష్యంగా బీసీ లందరూ పనిచేస్తారని తెలిపారు బీసీ బిడ్డని చెప్పుకునే అర్హత లేదని ఎదేవ చేశారు. ఇన్ని సంవత్సరాలలో ఏ ఒక్కరోజు కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బిడ్డలని గుర్తుకు రాలేదా అంటూ ఆవేదన చేశారు. ఎన్నికలో బీసీ బిడ్డగా ప్రతి గడపగడపకు పోయి కెసిఆర్ గెలుపు కోసం పనిచేస్తామని అందరూ సమగ్రంగా ఉన్నారని అన్నారు. బీసీ సంఘాల్లో సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పీటీసీలు ఎమ్మెల్సీలు చైర్మన్లు ఉన్నారని తెలిపారు.

గజ్వేల్ బిజెపిలో మార్పు తీసుకొచ్చిన' గాడిపల్లి'

నవ తెలంగాణ- గజ్వేల్

నిన్న మొన్నటి వరకు గజ్వేల్ లో బిజెపి అంతంతగా ఉన్నప్పటికీ ఇప్పుడు బిజెపి గజ్వేల్ నియోజకవర్గంలో ఒక మార్పు వచ్చిందని చెప్పాలి. గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ వర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి బిజెపిలోకి రావడంతో ఒక్కసారి నియోజకవర్గంలోనే బిజెపి పార్టీకి ఒక కళ వచ్చింది. నిన్న మొన్నటి వరకు బిజెపిలో నాయకులు ఉన్నప్పటికీ వారికి తోడు గాడి పల్లి భాస్కర్ చేరడంతో బలోపేతం అవుతుంది. అదేవిధంగా గజ్వేల్ అసెంబ్లీ అభ్యర్థి, బిజెపి చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ బరిలో ఉండడం గాడి పల్లి భాస్కర్ మరింత ఒత్తిడి చేసి రంగంలో దించారు. నియోజకవర్గంలో బిజెపి పార్టీలో స్థానికంగా ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. నియోజకవర్గంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి



పల్లి భాస్కర్ కు 1985 నుండి టిడిపి నుండి ఫాలోయింగ్ ఉంది. దీనికి తోడు భారత రాష్ట్ర సమితిలో మున్సిపల్ చైర్మన్ గా పనిచేయడం మరింత కలిసి వచ్చింది. పార్టీలో సమిచిత స్థానం లేదని పార్టీ నుండి ఆయన వర్గ్యులతో బిజెపిలో చేరారు.. గాడి పల్లి భాస్కర్ కు తోడుగా మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, సంతోషిని రామచంద్ర చారి వెన్ను దన్నుగా నిలుస్తున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో పట్టున్న నాయకులుగా పేరు ఉన్నది. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పర్యటన విజయవంతం కావడానికి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు బాగా కష్టపడ్డారని చెప్పాలి. యువతను బిజెపి వైపు గాడి పల్లి అనూప్ తీసుకొస్తున్నారు. యువతలో అనేక ఆలోచనలకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న యువతకు బిజెపి అధికారం వస్తే ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయని వారికి అవగాహన కల్పిస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో యువత బిజెపి వైపు చాలా వరకు మొగ్గు చూపుతుంది. ప్రస్తుతం నియోజకవర్గంలో బిజెపి కొత్త ఉర్కలు వేస్తుంది. మర్కుకు మండలంలో మాజీ జడ్పిటిసి సింగం సత్తయ్య నాయకత్వంలో బిజెపి బలోపేతం అవుతుంది. మండలంలో పట్టున్న నాయకునిగా సత్తయ్యకు పేలుంది. శుక్రవారం ఈటెల పర్యటన మర్కుకు మండలంలో విజయవంతమైంది. ములుగు మండలంలో మాజీ జెడ్పిటిసి చెట్టి సులోచన సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి బలోపేతమవుతుంది. ఇదే పరిస్థితిలో తూప్రాన్, జగదేవ్పూర్, కొండపాక, వర్గల్ తదితర మండలాల్లో బిజెపి పుంజుకుంటుంది.

మాదిగల విశ్వరూప మహసభను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ-రాయపోల్

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ నవంబర్ 11 న హైదరాబాదులోని పరేడ్ మైదానంలో జరిగే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను సభను మాదిగ, ఉప కులాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో విశ్వరూప మహాసభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయని, ఎందరో పాలకులు, ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు మారారు, కానీ మాదిగలు, ఉప కులాల తలరాతలు మాత్రం మారడం లేదన్నారు. ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్ విధానం వల్ల మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇకపై ఇలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నవంబర్ 11న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్నారని, ఈ సభకు రాయపోల్ మండలం నుండి మాదిగలు, ఉప కులాలు అధిక సంఖ్యలో వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ముక్క పల్లి రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పుర నర్సింలు,రాములు,మహేష్, రాజయ్య,కర్ణాకర్,నరసయ్య,మల్లేశం పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలు ప్రజలను మోసం చేశాయి

నవతెలంగాణ-తొగుట

గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్,బీజేపీ లు ప్రజలను మోసం చేసాయని ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ ఆరోపించారు.శనివారం తుక్కాపూర్ గ్రామంలో స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి సతీమణి చెరుకు విజయ లక్ష్మి తుక్కాపూర్ గ్రామంలో కామిండ్ల దేవాలయం లో,హనుమాన్ దేవాలయలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీని వాస్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని వేడు కున్నారు.అనంతరం లింగాల కృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్,బీజేపీ పార్టీ లు ప్రజలను మోసం చేసా యని మండిపడ్డారు.

పదేళ్ల కాలంలో అభివృద్ధి శూన్యం

నియోజకవర్గంలో స్వర్గీయ మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి చేసిన పనులు తప్ప వేరే అభివృద్ధి శూన్యం అన్నారు.తుక్కాపూర్ గ్రామంలో మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూం, ప్యాకెజి ఇస్తామని చెప్పగానే పలాభిషెకలు చేసిన గ్రామ,మండల బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రశ్నిస్తున్నా మన్నారు.ఇంకో పార్టీ అభ్యర్థి ఇటీవల గెలిచిన బీజేపీ ఎమెల్యే రఘునందన్ రావు మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు అదనపు టీఎంసీ కాల్వలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు 250 గజాల ఓపెన్ ప్లాట్,ప్యాకెజీ ఇప్పిస్తా అని మాయ మాటలు మోసం చేశారని ఎద్దేవా చేశారు.ఎన్నో ప్రగల్భాలు పలికి సిద్దిపేట,గజ్వేల్ తరహాలో రూ.15 లక్షల పరిహారం ఇప్పి ఇప్పిస్తామని ఉప ఎన్నికల్లో మోస పూరిత మాటలు చెప్పారని అన్నా రు.మాట నిలబెట్టుకోకుంటే ఆరు నెలల తరువాత రాజీనామా చేస్తా నాని ఓట్లు దండుకున్నారని అన్నారు.చేతి గుర్తుకు ఓటు వేసి మన శ్రీనన్న ను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ గ్రామ అధ్యక్షులు బగ్రెంకల స్వామి ముదిరాజ్, బూత్ అధ్యక్షులు దూలం నర్సాగౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు చిక్కుడు గోపాల్,ఎస్సి సెల్ గ్రామ అధ్య క్షులు బొంబాయి వెంకట్,ప్రధాన కార్యదర్శి చిక్కు డు దుర్గయ్య, ప్రచార కార్యదర్శి దులం లచ్చాగౌడ్, లింగాల స్వామి,గ్రామ మహిళ లూ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీలు సమావేశాలు నిర్వహిస్తే పోలీసుల అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-రేగోడు

సమావేశాలు ర్యాలీలో నిర్వహించే పార్టీ నాయకులు తప్పనిసరిగా ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని రేగోడు ఎస్సై రాజయ్య అన్నారు. శనివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ లో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కావడం వలన ర్యాలీలు సమావేశంలో నిర్వహించే పార్టీల వారు ముందస్తుగా పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై రాజయ్య అన్నారు. పోలీసుల అనుమతి తీసుకుని ర్యాలీలు నిర్వహిస్తున్న ఇతర పార్టీలు గానీ పార్టీల వారిని వ్యక్తులను గాని ఎవరైనా అడ్డగించినట్లయితే వారిపై కూడ చర్యలు తీసుకోబడును అని అన్నారు. వాట్సాప్ గ్రూపులలో సోషల్ మీడియాలో విద్వేషాలను రెచ్చగొడుతూ పోస్టులు పెట్టినట్లయితే పోస్ట్ పెట్టిన వ్యక్తితో పాటు గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు, అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన తరలించిన చర్యలు ఉంటాయని తెలిపారు, ఎలాంటి ఆధారం లేకుండా 50,000కి మించి డబ్బులు తీసుకవెళ్ళకూడదు అని తెలిపారు.